వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 19, జూలై 2025 16 పేజీలు


## మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి



16వ పేజీలో...

నర్సంపేటలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు రేషన్ కార్డులు మహిళలకు చెక్కులు అందించిన ఎమ్మెల్యే దొంతి

## మహిళలను కోటీశ్వరులుగా చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



9వ పేజీలో...

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ ఎల్బీనగర్ లోని ఏ వన్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల్లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మతి కొండ సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.



2 లో..

## మహిళ ఆర్థిక స్వాలంబన

# కోసం ప్రభుత్వం కృషి



2వ పేజీలో...

- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ..
- ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు...
- భారీగా తరలివచ్చిన మహిళలు.. వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ
- మహిళా సంఘాలకు రెండు ఆర్టీసీ బస్సుల అప్పగింత...
- హాజరైన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## ప్రజల సందర్శనార్థం తెల్లపులి



9వ పేజీలో...



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త వరంగల్ హంటర్ రోడ్ లోని కాకతీయ జూలాజికల్ పార్క్ లో నిర్మించిన టైగర్ ఎన్ క్లోజర్ నందు, నెహ్రూ జూలాజికల్ పార్క్ హైదరాబాద్ నుండి తీసుకువచ్చిన తెల్లపులిని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రజల సందర్శనార్థం ఎంక్లోజర్ లోకి శుక్రవారం విడుదల చేయడం జరిగింది.

హన్మకొండలోని జూ పార్క్‌ను మరింత అభివృద్ధి చేస్తాం

రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాదు నుంచి తెచ్చిన తెల్ల పులిని ప్రజల సందర్శనార్థం విడుదల

## నేడు నగరంలో కేంద్ర మంత్రుల పర్యటన

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్..

హన్మకొండ బ్యూరో.ప్రభాతవార్త : ఓరుగల్లు ప్రజల చిరకాల స్వప్నమైన కోచ్ ఫ్యాక్టరీనీ 2023 సంవత్సరంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న రైల్వే మాన్యు ఫ్యాక్చరింగ్ యూనిట్‌కు భూమిపూజ చేశారు. ఆనాడు ప్రారంభమైన నిర్మాణం పనులు ఇప్పుడు దాదాపు 6070 శాతం వరకు పూర్తయ్యాయి. వాటిని పరిశీలించడానికి కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సికింద్రాబాద్ నుండి కాజీపేట జంక్షన్ కి ప్రత్యేక రైలులో చేరుకొని అక్కడి నుండి కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ (RMU) ను పరిశీలించనున్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2వ పేజీలో...

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, నూతన రేషన్ కార్డులు, వివోఏలకు స్టీల్ బ్యాంకు కిట్ల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

# మహిళ ఆర్థిక స్వాలంబన కోసం ప్రభుత్వం కృషి

## రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ..

**చిట్యాల, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా పనిచేస్తుందని, వారి ఆర్థిక స్వాలంబన సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామీణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయ ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ, సే ర్ఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ, ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందించి, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి కృతనిచ్చేయంతో పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు అనేక వ్యాపార, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిందని పేర్కొన్నారు. మహిళలు తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని, నూతన ఓ రవడులతో కొత్త వ్యాపారాలను ఎన్నుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులు ఉన్నట్లు చెప్పారు. ప్రతి మహిళ సంఘాలలో చేరాలని సూచించారు. పదహారేళ్ల నుండి 60 ఏళ్ల వృద్ధురాలు వరకు సంఘంలో చేరే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని పునరుద్ధరించారు. ఇందిరాగాంధీ మహిళా శక్తి చాటి పాకిస్తాన్ ను గడగడలాడించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ ఉక్కు మహిళగా గుర్తించబడిందని తెలిపారు. పేదరిక నిర్మూలన అంటే మహిళలు ఆర్థికంగా ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధానిలో నీ శిల్పారామంలో 300 కోట్లతో నిర్మించిన స్టాల్లో మహిళలు తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాల కోసం ముందస్తుగా పెట్టుబడి సహాయం చేసి మహిళలను ఓనర్లుగా చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. సంఘంలోని మహిళలు మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకునేందుకు సాధారణ మరణానికి రూ 2 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ, 10 లక్షల ఎక్స్ గ్రేషియా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలకు మహిళా శక్తి క్యాంటీన్లు, గోడం, మిల్లులు, పెట్రోల్ బంకులు, పౌల్ట్రీ ఫార్మ్స్, సోలార్ విద్యుత్తు, ఆర్టీసీ బస్సులను వ్యాపార సదుపాయాలుగా అందించడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే సంఘాలకు 26 వేల కోట్ల రుణాలను ఇచ్చామని, రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డల ప్రభుత్వాన్ని స్పష్టం చేశారు. 18 నెలల కాలంలో మహిళల ఆర్థిక అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నైన్ పాకలో నాలుగు ఎకరాల స్థలం ఉందని అందులో త్వరలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసి మహిళా సంఘాలకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. ఏడు మండలాలలో ప్రభుత్వ భూములను గుర్తించి పెట్రోల్ బంకులను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇప్పటికే మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు . ఆరోగ్యశ్రీ సేవలను ఐదు లక్షల నుండి 10 లక్షలకు పెంచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ఘనత అని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గత ప్రభుత్వ ఆయాంలో 224 చెరువులు తెగిపోతే పట్టించుకున్న నాది లేదని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి 124 చెరువులను సుమారు 70 కోట్లతో మరమ్మతులు చేయించడం జరిగిందని స్పష్టం చేశారు. మంత్రి సీతక్క ఇచ్చినా రూ 100 కోట్ల నిధులతో తెగిన రహదారులను మరమ్మత్తు చేయడం జరిగిందని చెప్పారు. మహిళలు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళల ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందని, అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను మహిళా సంఘాలకు అప్పగించామని చెప్పారు. సౌకర్యాల కల్పన, విద్యార్థులకు యూనిఫాం కిట్లు, నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే మొబైల్ చేపల విక్రయాల వాహనాలు, చల్ పూర్ లో మిల్లెట్ యూనిట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం రూ 1.85 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను, రూ 20 లక్షల ఇన్సూరెన్స్, రూ 3.30 లక్షల లోన్ బీమా చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. చిట్యాల, టేకుమట్ల మండలాలకు కేటాయించిన రెండు ఆర్టీసీ బస్సులను సంఘాలకు అప్పగించారు. కార్యక్రమంలో సెల్ఫ్ డైరెక్టర్ రజిని, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ౹్ర, ఆర్డీవో బాలకృష్ణ, మండల ప్రత్యేక అధికారి వ్యాల్య నాయక్, ఆర్డీవో రవి, మార్కెట్ చైర్మన్ లు గుమ్మడి శ్రీదేవి, కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, సింగిల్ విండో చైర్మన్లు, తహసిల్దార్ షేక్ ఇమామ్ బాబా, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, డిపిఎంలు రవి, చౌహన్, వేణుగోపాల్ రెడ్డి, ఏపిఎం మంజుల, మండల సమైక్య అధ్యక్షురాలు కొక్కుల ఉమా, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నేడు నగరంలో కేంద్ర మంత్రుల పర్యటన...

## కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి,రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్..

**హన్మకొండ బ్యూరో.ప్రభాతవార్త :** ఓరుగల్లు ప్రజల చిరకాల స్వప్నమైన కోచ్ ఫ్యాక్టరీనీ 2023 సంవత్సరంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వయంగా కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న రైల్వే మాన్యు ఫ్యాక్చరింగ్ యూనిట్ కు భూమిపూజ చేశారు. ఆనాడు ప్రారంభమైన నిర్మాణం పనులు ఇప్పుడు దాదాపు 6070 శాతం వరకు పూర్తయ్యాయి. వాటిని పరిశీలించడానికి కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి,రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సికింద్రాబాద్ నుండి కాజీపేట జంక్షన్ కి ప్రత్యేక రైలులో చేరుకొని అక్కడి నుండి కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ (ఓలీగీ) ను పరిశీలించనున్నారు.ఈ సందర్భంగా బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కొలను సంతోష్ రెడ్డిఅధ్యక్షతన హనుమకొండ హంటర్ రోడ్డు దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కొలను సంతోష్ రెడ్డి గారు మాట్లాడుతు బిజెపి హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి కేంద్ర మంత్రులను భారీ ర్యాలీగా రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ కు చేరుకుంటామని. కావున ఈ యొక్క పర్యటన కార్యక్రమంలో బిజెపి ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన ప్రతి ఒక్కరు హాజరై వారి పర్యటనను విజయవంతం చేయాలి అని పిలుపు నిచ్చారు. ఈ యొక్క సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మర్తినేని ధర్మారావు, రాష్ట్ర నాయకులు డా.పగడాల కాళిప్రసాద్, చాడ శ్రీనివాస్ రెడ్డి, రావుల కిషన్, డా. సిరంగి సంతోష్, జిల్లా నాయకులు, డివిజన్, మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

## రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ .. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, నూతన రేషన్ కార్డులు, వివోఏలకు స్టీల్ బ్యాంకు కిట్ల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ బ్యూరో.ప్రభాత వార్త.**నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని శ్రీ ఫంక్షన్ హాలులో నూతన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ లక్ష్మి ౹్ర షాదీ ముబారక్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు, వివోఏలకు స్టీల్ బ్యాంక్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పర్యావరణానికి, మానవాళికి ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరంగా మారిందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడలో స్టీల్ బ్యాంకు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించామని అన్నారు. మహిళా సంఘాలు స్టీల్ బ్యాంకు బాధ్యతలను నిర్వర్తిస్తారని, గ్రామాలలో స్టీల్ బ్యాంక్ నిర్వహణకు వారే బాధ్యులని పేర్కొన్నారు. గ్రామాలలో ఏ కార్యము జరిగిన వీటిని వినియోగించుకునేలా వివోఏలు కృషి చేయాలన్నారు. మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్న కాలుష్యాల్లో ప్లాస్టిక్ ఒకటని, ప్లాస్టిక్ వాడకంతో ఆరోగ్యానికి హానికరంగా, విషంగా మారుతుందన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా అందరూ కూడా స్టీల్ వస్తువులనే వినియోగించాలని సూచించారు. ఫంక్షన్స్ లో ప్లాస్టిక్ ప్లేట్ల స్థానంలో స్టీల్ లేదంటే మోదుగు ఆకు విస్తర్లను వాడాలన్నారు. ప్లాస్టిక్ ను వాడొద్దు అని కోరారు. నియోజకవర్గంలో 340 హోటల్స్ ఉండగా వాటికి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉన్న 49 హోటళ్లకు 100 స్టీల్ ప్లేట్లు, గ్లాసుల చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని తన తండ్రి పేరిట స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసి వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గత పదేళ్లలో పేదలకు ఇల్లు రాలేదని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అర్హుల జాబితాను రూపొందించి ఇస్తే తాను వారికి ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా 400 నుంచి 600 స్క్వేర్ ఫీట్ల వరకే ఇల్లు నిర్మాణం చేసుకోవాలన్నారు. ఎక్కువ విస్తీర్ణం లో ఇల్లు కట్టుకొని ఇబ్బందులు పడొద్దని కోరారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమచేసినట్లు తెలిపారు. నివాస గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. మహిళా సంఘాల పేర్లతో బస్సులు ఇవ్వనున్నామని, వాటికీ ఓనర్లుగా




మహిళా సంఘాలనే చేయబోతున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. నిధులు లేకున్నా ప్రజా సంక్షేమ పట్ల చిత్తశుద్ధితో పథకాలను అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. భీమదేవరపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తన తండ్రి గారి పేరిట స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక రోగాల బారిన పడతారని, వివోఏలకు స్టీల్ బ్యాంకు ద్వారా స్టీల్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి ౹్ర, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు, మహిళలకు స్టీల్ బ్యాంక్ కిట్లను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పంపిణీ చేశారు. అంతకుముందు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తకొండ లోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నారాయణగిరి నుండి కొత్తకొండ వరకు రోడ్డు విస్తరణ పనులను ఎర్రబెల్లి గ్రామం వద్ద నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ములుకనూరులోని రైతు వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి ప్రారంభించారు. ఇక్కడ ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మొక్కలు నాటారు. తెలంగాణ మోడల్ స్కూల్ ను మంత్రి, కలెక్టర్ లు సందర్శించి ఇక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతుల కల్పనకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ముల్కనూరు నుండి కొత్తపల్లి వరకు నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులను మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిఆర్డివో మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఇతర అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేటి వరకు 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు

## రేషన్ కార్డులలో 26 వేల 766

## కుటుంబ సభ్యుల పేర్లు నమోదు

## వరంగల్ జిల్లా కలెక్టర్

## డాక్టర్ సత్య శారద

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ జిల్లాలో శుక్రవారం వరకు 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.జిల్లాలోని 13 మండలాలలో ఇప్పటివరకు మొత్తం 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతోపాటు రేషన్ కార్డులలో 26 వేల 766 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు. చెన్నారావు పేట మండలంలో 350 , మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేయగా, 1557 మంది కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసినట్లు, అదేవిధంగా దుగొండి మండలంలో 482 కార్డులు జారీ, 1158 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు, , గీసుకొండ మండలంలో 294 కార్డులు జారీ, 1382 సభ్యుల పేర్లు నమోదు, ఖానాపూర్ మండలంలో 72 కార్డులు జారీ,



1078 మంది పేర్లు నమోదు, ఖిలా వరంగల్ లో 1197 రేషన్ కార్డులు జారీ, 3898 పేర్లు నమోదు, నల్లబెల్లి మండలంలో 79 రేషన్ కార్డులు జారీ, 1162 కార్డులో పేర్లు నమోదు, నర్సంపేటలో 281 కార్డులు జారీ, 2071 పేర్లు నమోదు, నెక్కొండ మండలంలో 800 రేషన్ కార్డులు జారీ, 3183 కార్డులలో పేర్లు నమోదు, పర్వతగిరి మండలంలో 323 కార్డులు జారీ, 1853 కార్డులలో పేర్లు నమోదు, రాయపర్తి మండలంలో 551 కార్డులు జారీ, 2213 పేర్లు నమోదు, సంగెం మండలంలో 460 కార్డులు జారీ, 1594 కార్డుల్లో పేర్లు నమోదు, వరంగల్ మండలంలో 1662 కార్డులు జారీ, 3988 కార్డులో పేర్లు నమోదు, వర్ధన్నపేట మండలంలో 264 నూతన రేషన్ కార్డులు మంజూరు, 1629 రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసి మొత్తం 33 వేల 581 రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు.ప్రజాపాలన గ్రామ సభల్లో స్వీకరించిన దరఖాస్తును ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయబడినదని, వీటిలో అర్హత గల వారిని మంజూరు చేయడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు..




# కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా

## మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

*నర్సింహుల పేట.. జూలై 18.. ప్రభాత వార్త...*



డోర్నకల్ నియోజకవర్గం లోని కార్యకర్తలకు కష్టం వస్తే ఆదుకుంటానని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు శుక్రవారం మండలంలోని పకీర తండకు చెందిన గుగులోతు బీమా మృతి చెందడంతో వారి భౌతికయానికి పూలమాలు వేసి నివాళులర్పించే అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో తాను పదవిలో ఉన్నా లేకపోయినా కార్యకర్తలకు కష్టం వస్తే వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారని కార్యకర్తలకు భరోసా కల్పించారు. నాయకులు రవికుమార్ శ్రీను యాకన్న జానీ తదితరులు పాల్గొన్నారు.

# అన్న రౌడీ షీటర్ తమ్ముడు రౌడీ వేషాలు

## వారసత్వంగా వస్తున్న భూమిపై అక్రమ కట్టడాలు

## అడ్డుకోడానికి వెళ్లిన మహిళా బాధితులపై

## అసభ్య పదజాలం

## పోలీసుల సాక్ష్యంగా మహిళలపై

## పిడి గుద్దుల వర్షం

*వరంగల్ క్రైం జులై 18 ప్రభాతవార్త*



బూకబ్జా విషయంలో మహిళలపై దాడి వేలేరు మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల ముంది బహాబాహి దాడి ప్రధార్థించడం చర్చనీయంసంగా మారింది. వేలేరు మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు రౌడీ షీటర్ సద్ధం హుస్సేన్ తమ్ముడు మహమ్మద్ సలీం బుకబ్జాలకు పాల్పడి దాడులు చేస్తున్నారని బాధితురాలు బత్తుల జ్యోతి భర్త నిరంజన్, కుమార్తె బత్తుల శ్రావణిలు ఆవేదన వ్యక్తం చేసారు. అసభ్య పదజాలంతో దూషిస్తూ ఆడవారని కూడా చూడకుండా బహిరంగంగా పోలీసుల ముందే పిడి గుద్దులు గుద్దటం రౌడీ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని ఆరోపించారు. పోలీసులు సంబంధిత అధికారులు తమకు న్యాయం చేయాలనీ వేడుకుంటున్నారు.

# పాఠశాలల్లో వనమహోత్సవ కార్యక్రమాలు

*నడికూడ, జులై 18,ప్రభాతవార్త:*



నడికూడ మండల కేంద్రంలో, మండలంలోని ముస్త్యాలపల్లి, చౌటుపర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో వన మహోత్సవం ( మొక్క నాటుదాం అమ్మ పేరు మీద ) అనే కార్యక్రమం సందర్భంగా నడికూడ మండల ప్రత్యేక అధికారి బక్కి నవీన్ కుమార్ మొక్కను నాటి నీళ్ల పోయడం జరిగింది.పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని కాళ్ళు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. ఎంపిడిఓ విమల మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని మీ తల్లిదండ్రులకు కూడా జాగ్రత్తలు చెప్పాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటికి కనీసం 6 మొక్కలైన నాటాలి అని ఆక్సిజన్ శాతాన్ని పెంచండి అని అన్నారు. ఎంపీవో రవి ఎం ఈ ఓ హనుమంత రావు ఏ పి ఓ విద్యావతి గ్రామ పంచాయతీ కార్యదర్శులు బిక్షపతి,నాగరాజు,కరుణ, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు , శ్రీను, గోవిందు నవీన్ కుమార్ దర్శన్ ఉపాద్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన జిల్లా ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్

## జాతీయస్థాయి నేషనల్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో

## ద్వితీయ స్థానం పొందిన చైతన్య విద్యార్థులు.

## శుభాకాంక్షలు తెలిపిన శ్రీ చైతన్య విద్యా సంస్థల

## చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,ఏ జీ ఎం.చేతన్.

*మహబూబాబాద్,ప్రభాత వార్త,జులై 18.*

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గల శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు నేషనల్ స్పేస్ కాంటెస్ట్ లో రిలేటివిస్టిక్ ఆస్ట్రానమీ అనే అంశంపై పరిశోధన చేసి జాతీయస్థాయి పోటీలకు పంపగా ద్వితీయ స్థానం కైవసం చేసుకోగా విద్యార్థులను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ అభినందించారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులను ఎస్పీ మెమెంటో పతకాలతో సత్కరించారు.అనంతరం మాట్లాడుతూ కష్టపడి చదివి ఇప్పుడు ఉన్న పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా నవీకరించుకోవాలన్నారు.తల్లిదండ్రులకు, పుట్టిన నేలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.క్రమశిక్షణతో మసలు కుంటే ఎంతటి అనితర సాధ్యమైన పనిని కూడా సులువుగా చేయవచ్చునని హితవు పలికారు.బహుమతి పొందిన విద్యార్థులను ఉపాధ్యాయులను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏ జి ఎం చేతన్ అభినందించారు.అదేవిధంగా స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్లు కృష్ణారావు,పార్వతి, గౌతమి తదితరులు అభినందించారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కావలసినటువంటి అన్ని రకాల సదుపాయాలను అందిస్తూ విద్యతోపాటు విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుంచే విధంగా పాఠశాలలో నాసా ప్రోగ్రాం ను ఏర్పాటు చేశామని తద్వారా ఎంతోమంది విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహద పడుతున్నామని పాఠశాల చైర్మన్ శ్రీధర్ అన్నారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను డైరెక్టర్ శ్రీవిద్య ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అక్షయ,సహస్ర,లిఖిత్,వినయ్, ఆవిష్ రామ్,మోక్షి త్, గౌతమ్,శ్రీ వర్ష,దీక్షి త, ఆరాధ్య,చైతన్య,ప్రణవ్ మరియు జైద్ అయాన్ లతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ మదార్,జోనల్ కో ఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్షి ్మ , ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ షాహానాజ్, ఏవో సుధాకర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి

## మండల వైద్యాధికారి కవిత

*నరసింహులపేట... జూలై 18... ప్రభాతవార్త ...*



పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని ఉమ్మడి నర్సింలపేట మండల వైద్య అధికారి కవిత విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండలంలోని బీసీ ఎస్సీ కస్తూరిబా పాఠశాలలో హెల్త్ క్యాంపు నిర్వహించి ప్రస్తుతం వర్షాకాలం సీజన్లో ఈగలు దోమల వలన అనేక వ్యాధులు రావడం జరుగుతుందని వీటిని అరికట్టేందుకు తప్పనిసరిగా పరిసరాలు పరిశుభ్రత పాటించవలెను విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ స్వప్న వైద్య సిబ్బంది సుజాత ప్రసన్నకుమారి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలకు సురక్షితమైన ప్రసవాలు

## వైద్యురాలు దుర్గ భవాని

*పినపాక ప్రభాత వార్త,జులై 18.*

గర్భిణీ మహిళలకు ప్రభుత్వ వైద్యాలలో సురక్షి తంగా సుఖప్రసవాలు నిర్వహించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని గర్భిణీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల కేంద్రంలో గల ప్రభుత్వ వైద్యాశాల వైద్యురాలు దుర్గాభవాని కోరారు. ఈ సందర్భంగా మండల పరిధిలో గూడెం గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా విష జ్వరాలు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధులు వ్యాపించకుండా ప్రతి ఇంటికి దోమల మందు పిచికారి చేయించారు.గ్రామ ప్రజలతో వైద్యురాలు దుర్గా భవాని మాట్లాడుతూ ప్రజలు తమ ఆవాసాల వద్ద మురుగునీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్లాస్టిక్,రబ్బర్ లాంటి నిరుపయంగా ఉన్న పాత్రల్లో నీరు చేరకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఈ బయ్యారం పంచాయతీలోని గాండ్ల బయ్యారం వీధిలో పర్యటించిన వైద్యురాల దుర్గాభవాని గర్భిణీ మహిళల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్న వైద్య సేవలు ఆపరేషన్ లేకుండా జరిగే సుఖ ప్రసవాలు,తద్వారా జరిగే ప్రయోజనాల గురించి వారికి వివరించడం జరిగింది. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

## ధన్వాడలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

కాటారం, జూలై 18, ప్రభాతవార్త

కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ధన్వాడలో, కాటారం గ్రామంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం.మౌనిక ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరంను నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ప్రజలకు మందులు పంపిణీ చేశారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఫ్రైడే డ్రైడే గురించి అవగాహన కల్పించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి డ్రై డే చేయించారు. గ్రామంలోని ప్రజలకు ప్రతి శుక్రవారం ప్రతి మంగళవారము తప్పనిసరిగా డ్రైడే చేసుకోవాలని తెలియజేశారు. పరిసరాలు పరిశుభ్రంగా లేనట్లయితే సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలుతాయన్నారు. కావున ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను, గ్రామంలో




ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురికి గుంటలలో నీటి నిల్వ ఉంచరాదని, మురికి గుంటలలో నీరు నిలువ ఉన్నట్లయితే దోమలు పుట్టి పెరుగుతాయన్నారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలన్నారు. జ్వరము అని తెలియగానే ఆరోగ్య కార్యకర్తలను కానీ, ఆశా కార్యకర్తలను గాని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే సందర్శించాలన్నారు. జ్వరానికి సంబంధించిన అన్ని రక్త పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయబడతాయని తెలిపారు. కావున ప్రజలు జ్వరము అని తెలియగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి ఉచిత రక్త పరీక్షలు చేయించుకో వాలన్నారు. వైద్య శిబిరంలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మౌనిక, గంగారం ఎంఎల్ హెచ్ పి డాక్టర్ సుమన్, సిహెచ్ ఓ నిర్మల, మహిళా హెల్త్ అసిస్టెంట్లు జన్ను నిర్మల, పి. రజిత, జే.శ్యామల, ఐహెచ్ సి కౌన్సిలర్ హరికృష్ణ, మారుతి, ల్యాబ్ టెక్నీషియన్ రాజబాబు, ఓఆర్ డబ్ల్యు, ధన్వాడ గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, ఆశా కార్యకర్తలు బి.లత, కే. రాజేశ్వరి, సరిత, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న ఫర్టిలైజర్ అసోసియేషన్ నాయకులు

కాటారం, జూలై 18, ప్రభాతవార్త



వాసవి ఫర్టిలైజర్స్ ఒడిపిలవంచ యజమాని పోటు ప్రభాకర్ అంతిమ యాత్రలో కాటారం ఫర్టిలైజర్స్ అధ్యక్షులు కవ్వాల చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు సమ్మిరెడ్డి, ఉపాధ్యక్షులు అల్లాడి చంద్రమౌళి, తోటి డీలర్లు చెన్నకేశవ్, గట్టు రమేష్, చిరంజీవి, రమణ పాల్గొని నివాళులర్పించారు. తోటి ఫెర్టిలైజర్ యజమాని అకాల మరణం పొందడం తీవ్రంగా కలిసి వేసిందని అన్నారు.

## సంతాపంగా ఫర్టిలైజర్ దుకాణాల బంద్

కాటారం, జూలై 18, ప్రభాతవార్త

తోటి డీలర్, వాసవి ఫర్టిలైజర్స్ ఒడిపిలవంచ యజమానిపోటు ప్రభాకర్ అకాల మరణం చెందారు.వారి ఆత్మశాంతి కొరకుఫర్టిలైజర్స్ షాపులు మండల వ్యాప్తంగా శుక్రవారం మధ్యాహ్నం 3గంటల నుండి పూర్తి బంద్ చేసి సంతాపం తెలియజేయడం జరిగిందని కాటారం మండల ఫర్టిలైజర్స్ అధ్యక్షులు కవ్వాల చంద్రశేఖర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## భాదిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, జూలై 18, ప్రభాతవార్త

కాటారం మండలం గారేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తైనేని సతీష్ కాలు ఫ్యాక్చర్ కాగా వారిని, చెవి సమస్య తో బాధపడుతున్న దేవరకొండ వెంకటస్వామిని, ఎర్రగుంటపల్లిలో ఊరగొండ లింగయ్యకు ఇటీవల హార్ట్ బైపాస్ సర్జరీ జరుగగా వారిని, సబ్ స్టేషన్ పల్లిలో బట్టలశెట్టి సతీష్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడగా వారిని, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బట్టు నవీన్ ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని పరామర్శించారు.గారేపల్లి లో జాడి దుర్గయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని ఏవిఎస్ ఫంక్షన్ హాల్ లో కానిస్టేబుల్ గుంటి రమేష్ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఒడిపిలవంచ గ్రామంలో నిమ్మల సుధాకర్ కాలుకు ఇటీవల శస్త్ర చికిత్స జరుగగా వారిని పరామర్శించి, పోటు ప్రభాకర్ మరణించగ వారి పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.గుమ్మలపల్లి గ్రామంలో కంకణాల రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు.వారి వెంట బిఆర్ ఎస్ జక్కు రాకేష్, బిఆర్ ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, పూర వెంకటాశ్వరరావు, పంతకాని సదవలి, గాలి సాదవలి, జక్కు శ్రావణ్, ఉప్పు సంతోష్, ధన్వాడ మాజీ సర్పంచ్ తోంబర్ల వెంకటరమణ, అత్కూరి బాలరాజు, మానేమ్ రాజబాపు, కొడపర్తి రమేష్, పైడకుల మహేందర్, వేములవాడ రాజబాబు, బొడ్డు సుధాకర్, చక్రి, తూటి మనోహర్, బోడతిరుపతి, సకినాల ప్రశాంత్, పాగే రజకర్, జిమ్మడా వంశీ, ఎండీ జమీ,ర్ కాటారపు రాజమోగిలి , ఎండీ సిరాజ్, తోట సతీష్, ఒడెల చంద్రయ్య, బొబ్బిలి వినోద్ తదితరులు పాల్గోన్నారు.



## జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కోట రాజబాబు

భూపాలపల్లి, జూలై 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ గా కోట రాజబాబు నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ గా నియమించుటకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఇతర మంత్రులు శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కోట రాజబాబు తెలిపారు.

## పెద్దమ్మ గడ్డలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు

### మెడికల్ ఆఫీసర్ తక్కలపల్లి సంజయ్.

వరంగల్ బ్యూరో జూలై 18 ప్రభాతవార్త :



ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాల ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దమ్మగడ్డ యుపిహెచ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తక్కలపల్లి సంజయ్ అన్నారు శుక్రవారం నగరంలోని పెద్దమ్మ గడ్డలో గల యూపీహెచ్సి ఆధ్వర్యంలో ఏఎంసీ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య ఆరోగ్య సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.

# ఓట్లేసినోళ్లకు అండగా ఉండి ఆకలి తీర్చాలే

### మెజార్టీ ఇచ్చే కాటారం ప్రజల గోస మంత్రికి పట్టదా

### నాట్లు కాకముందే యూరియా కోసం తిప్పలు పడుతాండ్లు

### రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

కాటారం, జూలై 18, ప్రభాతవార్త

ఓట్లు వేసిన ప్రజలకు అండగా నిలిచి వారి ఆకలి తీర్చాల్సిన బాధ్యత నాయకుడిపై ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట యూరియా కోసం క్యూలైన్లో నిల్చున్న రైతులను కలిసి వారితో మాట్లాడారు. రెండు,



మూడు రోజులుగా యూరియా కోసం లైన్లో నిల్చుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజల కష్టాలను, సమస్యలను ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు చెప్పినా స్పందించడం లేదన్నారు. ఇంత పెద్ద సమాజంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న వ్యవసాయకూలీలు, రైతులు, కార్మికులు మూడు ఓట్లు ఉన్న మీ కుటుంబాన్ని అనేక మార్లు ఆదరించి అవకాశం కల్పించినా మా గురించి ఆలోచన చేయడం లేదని చెప్తున్నా పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఎప్పుడుఓట్లు వచ్చినా కాటారం మండల ప్రజలకు దుద్దిళ్ల కుటుంబానికి వేలలో మెజార్టీ ఇస్తున్నారని, మెజార్టీ ఇచ్చే కాటారం ప్రజల గోస మంత్రికి పట్టదా అని ఆయన ప్రశ్నించారు. అధికారం, మంత్రి పదవి వచ్చేందుకు కారణమైన కాటారం ప్రజల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొనడం మూలంగా ఇంకా పూర్తి స్థాయిలో వరి నాట్లు కాలేదని, ఈ సమయంలోనే రైతులు ఇలా క్యూలైన్లో రోజుల తరబడి నిలబడితే నాట్లు పూర్తి అయితే ఇంకా పరిస్థితి ఎలా ఉంటుందో మంత్రి ఆలోచన చేయాలన్నారు. దేశంలో తమ కుటుంబానికే కోట్లు సంపాదించుకుని ప్రజలను గాలికి వదిలేసే నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం మంథని ఎమ్మెల్యే అని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సీజన్లో రైతులకు పచ్చిరొట్టె విత్తనాలు, పప్పు దినుసుల విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే స్పందించి వరినాట్లు పూర్తయే సమయానికి రైతులకు సరిపడా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. వారి వెంట బిఆర్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, పురా వెంకటేశ్వర రావు, జక్కు శ్రవణ్, పంతకాని సదవలి, తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ డాక్టర్ కు ఘన సన్మానించినం

*జులై 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:శుక్రవారం వరంగల్ ఆర్టీసీ డిస్పెన్సర్ లో పనిచేస్తున్న డాక్టర్ వి. మన్మోహన్ సింగ్ ని ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున మర్యాదపూర్వకంగా కలిసి వారి యొక్క వైద్యవృత్తిలో చేస్తున్న సేవలను మరియు ఆర్టీసీ కార్మికుల పట్ల వైద్యపరంగా చేస్తున్న సేవలను కొనియాడుతూ టి బి ఈ ఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ పరకాల డిపో తరఫున డాక్టర్ మన్మోహన్ సింగ్ ను అభినందించినారు. ఈ అభినందన కార్యక్రమంలో టి బి ఈ ఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మరియు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ పరకాల డిపో ప్రెసిడెంట్ లావుడియా గోవర్ధన్ నాయక్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ పరకాల డిపో సెక్రటరీ ఈ.ఆర్. ప్రసాద్ డాక్టర్



మన్మోహన్ సింగ్ యొక్క సేవలను కొనియాడుతూ డాక్టర్ వి. మన్మోహన్ సింగ్ కి టీ బీ ఈ ఎస్ ఎస్ డైరీ ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో బంజారాల తరఫున డిస్పెన్సరీ కాంపౌండర్ రాజేష్, మితిన్ లు కలిసి మన్మోహన్ సింగ్ ని ఘనంగా సత్కరించారు.




# రేషన్ కార్డు పంపిణి అనేది నిరంతర ప్రక్రియ

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*సంగెం, జులై 18, ప్రభాతవార్త*

రేషన్ కార్డు పంపిణి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే రేవూరి





ప్రకాష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి సారిగా కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల పంపిణికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంతట ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు శుక్రవారం లాంచనంగా రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ, సంగెం, కిలా వరంగల్ మండలాల్లో, 15, 16, 17 డివిజన్‌లకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులను ఎమ్మెల్యే రేవూరి అందజేశారు. సంగెం మండలంలోని ఆశాలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల కూచన గార్డెన్‌లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణి ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబ సభ్యులకు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొనుటకు దీనికి ఎలాంటి నిర్దేశిత తేది లేదని, ఇది నిరంతర ప్రక్రియ అని అర్హులైన నిరుపేద కుటుంబాలకు చెందిన బడుగు, బలహీన వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. గత బీఆర్‌ఎస్ కుటుంబ పాలనలో పది సంవత్సరాల కాలంలో కొత్త రేషన్ కార్డు ఇవ్వక పోగా నిరుపేద కుటుంబాలు నిస్సహాయతతో కాలం గడిపారని ఆయన ఆవేదన చెందారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము వచ్చాక బడుగు, బలహీన వర్గాల కోసం సహసోపేతమైన హామీలు ఇచ్చిన మాట కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దశల వారిగా అమలు చేసి తీరుతున్నాయని రాష్ట్రంలో బిఆర్‌ఎస్, బిజెపి కావాల్సుకొని పని కట్టుకొని అసత్యపు దుష్ప్రచారాలు చేస్తున్నారని గత కేసిఆర్ పాలనలో డబుల్ బెడ్ ఎక్కడ ఇచ్చారు. దళితులకు మూడు ఎకరాల ఎవరికి హక్కు పత్రాలు కల్పించారని ఒక లక్ష రూపాయల రుణమాఫీ ఒకేసారి మాఫీ చేశారా సంవత్సరం మూడు దఫాలుగా రుణమాఫీ చేసింది మేము అప్పుడే మీరు మరిచిపోయారా, దీంతో రైతుకు మరింత వడ్డీ పెరిగి మళ్లి ఎక్కడ ఉన్న లక్ష రూపాయల లోన్ అక్కడే ఉందని రైతులు ఈ రుణమాఫీ సంఘటన మరిచిపోలేదని, దళిత బందు మీ పార్టీకి చెందిన కుటుంబాలకే ఇవ్వలేదా అంటూ ఇలా చెప్పుకుంటూ పోతే అంగట్లా సరుకుల్లా మీ సంక్షేమ పథకాలన్ని ఫాల్తుగా మిగిలిపోయాయని నాటి కేసీఆర్ పాలనపై దుయ్యబట్టారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం ఒక నిర్ధిష్ట ప్రణాళిక బద్దంగా అమలు చేస్తూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృడ సంకల్పంతో ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను చూసి మిండుగు పడకనే బిఆర్‌ఎస్ నాయకులు గాయి గాయి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. సోషల్ మీడియా ద్వారా వస్తున్న అసత్య ప్రచారాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తిప్పికొడుతూ నాడు చేసిన అవినీతి పనులను ప్రజల ద్వారా వినిపిస్తూ వారిని ఎండగట్టాలని, కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. త్వరలో జరిగే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, సంగెం ఎంపిడివో రవీందర్, గీసుగొండ ఎంపిడివో కృష్ణవేణి, సంగెం తహసీల్దార్ రాజ్‌కుమార్, గీసుగొండ మండల తహసీల్దార్ రియాజోద్దిన్, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు జనగాం రమేష్, చాడ కొమురారెడ్డి, ఆయా మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండేటి కొమురారెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్‌రెడ్డి, మహిళా నాయకురాలు సంధ్యారెడ్డి, సంగెం మండల మాజీ ఎంపిపి కందకట్ల కళావతి, మాజీ జడ్పిటిసి గుగులోతు వీరమ్మ, మండల కన్వీనర్ కందకట్ల నరహరి, ఎనుమాముల డైరెక్టర్ అచ్చ నాగరాజు, కాపుల కనపర్తి సొసైటి డైరెక్టర్ సోలగూరి భాస్కర్, నాయకులు విలాసాగరం వెంకటేశ్వర్లు, తీగరాజుపల్లి మాజీ సర్పంచ్ కరుగుత్త రమాగోపాల్, కిషోర్‌యాదవ్, మైదంశెట్టి బుచ్చయ్య, రవీందర్, మెట్టుపల్లి రమేష్, తదితర మహిళా నాయకులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దొంగిలించబడిన నాలుగు ద్విచక్ర వాహనాలను బాధితులకు అప్పగింత

*జులై 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:శుక్రవారం కమీషనర్ అఫ్ పోలీస్ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు పకడ్బందీగా వాహనాలు తనిఖీ చేయడం వలన , తెలంగాణ రాష్ట్రము లో దొంగిలించబడిన ద్విచక్రవాహనాలను పట్టుకొని సంబంధిత బాధితులకు హనుమకొండ ట్రాఫిక్ సిఐ జి. సీతారెడ్డి శుక్రవారం వారికి అప్పగించారు. హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు రోజువారీ చేసే వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేయడం వలన గత 15 రోజులలో దొంగిలించి నడుపుతున్న 4 మోటార్ సైకిళ్లను రికవరీ చేసి, వాటి అసలు యజమానులకు ( బాధితులకు) శుక్రవారం అప్పగించడం జరిగిందన్నారుమట్టెవాడ కి చెందిన లీ.సాయికోటేష్ కి చెందిన పల్సర్ ద్విచక్రవాహనం గిళీ03 నీతీ 3860 నెంబర్ గలది 2025 ఫిబ్రవరి నెలలో దొంగిలించినట్లు మట్టెవాడ శిళీ లో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయబడింది. ఈ రోజు అట్టి వాహనం వాహన తనిఖీ లో పట్టుబడినది.దీనిని సంబంధిత భాదితునికి మట్టెవాడ పోలీస్ సమక్షంలో అందచేయడం జరిగింది. అలాగే ఈ నెల 16 వ తేదిన నల్లబెల్లి శిళీ పరిధిలో జాటోత్ రవి కి చెందిన పల్సర్ ద్విచక్రవాహనం దొంగిలించబడింది. దీనిపై దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. ఈ వాహనం కూడా నిన్నటి వాహన తనిఖీ లో పట్టుబడింది. ఈ వాహనాన్ని కూడా సంబంధిత భాదితునికి ఈ రోజు అప్పగించటం జరిగింది. అలాగే ఈ నెల 6 వ తేదిన వనపర్తి కి చెందిన గిళీ 32 తీ 1808 [illegible], 17 వ తేదీన భువనగిరి కీ చెందిన తిశి 24 తిబి 7377 పల్సర్ వాహనాలను సంబంధిత భాదితులకు అందచేయడం జరిగింది. జనవరి 2025 నుండి ఇప్పటి వరకు 14 దొందిలించిన ద్విచక్రవాహనాలను హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ వారు పట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సిఐ జి. సీతారెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

*ప్రభాతవార్త సుబేదారి:*

గురువారం రోజు రాత్రి ఎంజీఎం హాస్పిటల్ లో రాయినేని రాజు కన్నుమూశాడు ఈ సంవత్సరం జనవరి లో ఆరెపల్లి సమీపంలో గుర్తుతెలియని ఆటో ఢీకొనడంతో నిజాంపల్లి వాస్తవ్యుడైన రాయినేని రాజు తలకి తీవ్ర గాయాలు కాగా కోమాలోకి వెళ్లడంతో గత ఆరు మాసాలుగా వివిధ హాస్పటల్లో చికిత్స నిమిత్తం తిరుగుతూ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించకపోవడంతో ఎంజిఎం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు ఈ క్రమంలో గురువారం రోజు రాత్రి రాయినేని రాజు కన్నుమూశారు ఈ మృతితో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు ఇప్పటికైనా పోలీస్ అధికారులు విచారణ జరిపి గుర్తుతెలియని వాహనాన్ని గుర్తించి మృతుడి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

## ఉత్తమ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ అవార్డు అందుకున్న సరస్వతి

*బీబీనగర్, జూలై 18 ప్రభాతవార్త*

మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో ఏఎన్‌ఎం గా విధులు నిర్వహిస్తున్న కైరంకొండ సరస్వతి జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా జిల్లా స్థాయి మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) అవార్డు అందుకున్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్త్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో పని చేస్తున్న ఉత్తమ ఏఎన్‌ఎం గా విధులు నిర్వహిస్తున్న వారికి అవార్డులు అందజేశారు. ఇందులో భాగంగా బీబీనగర్ మండలంలో సరస్వతి కి ఫిమేల్ విభాగంలో జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు ను అందుకుంది. అవార్డును అందుకోవడం పట్ల పలువురు వైద్య సిబ్బందితో పాటు నాయకులు అభినందనలు తెలిపారు.



## చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రచ్చ యాదగిరి

*రామన్నపేట, జూలై 18 ప్రభాతవార్త*

చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ లోకి పట్టణానికి చెందిన పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి ని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా, బూరుగు వెంకటేశం ను రాష్ట్ర కమిటీ సలహా మండలి సభ్యులుగా నియమిస్తూ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ చేనేత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి నివేదికను రాష్ట్ర కమిటీకి అందజేస్తామన్నారు. రాష్ట్రంలో ఏ వృత్తిదారులకు లేని విధంగా చేనేత వృత్తిదారులకే జియో టాగ్ విధానం అమలు చేయడం సరికాదని, చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరికి జియో ట్యాగ్ నెంబర్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యదర్శిమేండె రామకృష్ణ, కోశాధికారి జెల్ల రఘు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ, మండల పద్మశాలి సంఘం నాయకులు, వృత్తిదారులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళ సాధికారతే ప్రభుత్వ ధ్యేయం..ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ .(ప్రభాతవార్త .జూలై 18

నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా ఆలయ మందిరంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :కొత్తగా ఎన్నికైన సంఘాల నాయకులని కలుసు కు న్నందుకుసంతోషం..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటగా ఆలోచించిదే మహిళల గురించి.. కుటుంబాన్ని సక్రమంగా నిర్వహించేది మహిళలే మీ శక్తి చాలా గొప్పది.. గడిచిన 10 సంవత్సరాల్లో వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదు, స్కూల్ కమిటీ చెర్మన్ గా చేయలేదు.. సంఘంలో సభ్యత్వం ఉన్నవారికి 10 లక్షల ప్రమాద భీమా ఇస్తున్నాం...ఇందిరా గాంధీ లాంటి శక్తిగా మీకు రావాలి..!!జిల్లాలో మొదటగా బస్సులు కోనే మహిళ సంఘాలు గా నకిరేకల్ ఉండాలి.. స్థానిక ఎమ్మెల్యే గా నా సహయ సహకారాలు ఉంటాయి..ప్రతి మహిళాలను అభివృద్ధి బాటలో నడవాలనే మా



ధ్యేయం..ఈ కార్యక్రమంలో ౣ శేఖర్ రెడ్డి,ౣౣ శేఖర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల. మాధవరెడ్డి స్థానిక మున్సిపాలిటీ చైర్మన్. రజిత. శ్రీనివాస్. .చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి భువనగిర్ని,. జంగారెడ్డి నల్గొండ,, శ్రవణ్ కుమార్ౣ స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఎకరానికి సాగు నీటిని అందిస్తాం

నకిరేకల్ ఎమ్మెల్యే వేములవీరేశం





ప్రభాతవార్త కేతేపల్లి జూలై 18 శుక్రవారం నాడు కేతేపల్లి మండలంలోని మూసీ రిజర్వాయర్ నందు కూడి కాలువ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు నాట్లు వేసుకునేటప్పుడు సాగునీరు విడుదల చేయాలని నిర్ణయించాం, చివరి ఆయకట్టు వరకు నీరు విడుదల చేయాలని అధికారులకు ఆదేశించినం,2 సార్లు 60 వేల ఎకరాలకు నీరు అందించే ప్రాజెక్టు,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకవచ్చి అభివృద్ధి చేస్తాం, నకిరేకల్ కేతేపల్లి మండలాల్లో ఉన్న కొన్ని గ్రామాలకు నీరు రావడంలేదు, తప్పకుండ నీరు అందిస్తాం, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, డిసి ఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, కేతపల్లి తహసీల్దార్ ఉదర గుడి రమాదేవి,మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి కోట పుల్లయ్య, మాజీ జెడ్పిటిసి జటంగి ముత్తమ్మ ,వెంకట్ వెంకట నర్సయ్య యాదవ్, మూసీప్రాజెక్ట్ అధికారులు, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పరిమితికి మించి ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు.

కొప్పుల.తిరుపతి,ఎస్సై వెంకటాపురం.



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం).ప్రభాత వార్త. ఏజెన్సీ లో రోజురోజుకి శృతి మించుతున్న అధిక లోడుతో వెళుతున్న ఇసుక లారీల ఆగడాలను వెంకటాపురం పోలీసులు కట్టడి చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మోతాదుకు మించి అధిక లోడుతో వెళుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై పోలీసులు కన్నేశారు.ఈ క్రమంలో వెంకటాపురం మండలంలోని వీరభద్రారం వే బ్రిడ్జి వద్ద శుక్రవారం సాయంత్రం ఎస్సై కొప్పుల.తిరుపతి, ప్రొబేషనరీ ఎస్సై సాయి కృష్ణ తో కలిసి సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బందితో ఇసుక లారీలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.ఈ తనిఖీల్లో అధికలోడుతో వెళ్తున్న రెండు ఇసుక లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మోతాదుకు మించి అధిక లోడుతో ఇసుక రవాణా చేపడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయబడుతుందని వెంకటాపురం ఎస్ఐ కొప్పుల.తిరుపతి హెచ్చరించారు.

## యోగ సుదర్శన క్రియ ద్వారా రోగ నిరోధక శక్తి పెంచుకోవచ్చు

చిట్యాల, జూలై 18, ప్రభాతవార్త



యోగా, ప్రాణాయామం, ధ్యానం, సుదర్శన క్రియ వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నిద్ర నాణ్యత కూడా పెరుగుతుందని శ్రీనివాసరావు గురూజీ అన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో స్థానిక ముప్పు మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన మెడిటేషన్, సుదర్శన క్రియ శిక్షణ తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా తరగతికి హాజరైన వారికి పలు ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోకల దేవదాస్, గంజి గోవర్ధన్, ఏళ్ల బయన్న, కోనేటి యాదగిరి, బూరుగు కృష్ణమూర్తి, మేడిశెట్టి ఉమాశంకర్, పొన్నం లక్ష్మయ్య, పోకల అశోక్, పోకల కర్ణాకర్, కందాటి కృష్ణారెడ్డి, కొంతం కృష్ణారెడ్డి, వనమా ప్రవీణ్, భోగా యాదగిరి, బొలుగూరి సైదులు, ఇమ్మడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భాద్యతగా మొక్కలు నాటాలి

ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్. ప్రభాతవార్త. జూలై 18 వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం నాడు నకిరేకల్ పట్టణంలో మొక్కలు నాటిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు, మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యం అవుతుంది...మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి, కమీషనర్, స్థానిక కౌన్సిలర్లు, బిక్షం రెడ్డి. రాచకొండ సునీల్ గౌడ్. లక్ష్మీనారాయణ గౌడ్. సైదులు గౌడ్.వీరు.బుద్ధం విజయ్ ప్రజాప్రతినిదులుతదితరులు పాల్గొన్నారు..

## జలగలంచ వాగుతో జలగండం లేనట్లేనా..?

తాత్కాలికంగా గోడమిర్మించిన వైనం

ముమ్మర్గంగా సాగిన పనులు

ఊపిరిపీల్చుకున్న హైవే అధికా రులు,

కంట్రాక్టర్ చొరవ, అధికారుల కృషిని ప్రశంసించిన కలెక్టర్,



మేడారం ప్రభాతవార్త (జూలై18) జలగవాగు జలగండం తప్పినట్లయింది, వాగుకు వరదప్రవాహంతుండగా ఎడమవైపున గడజలేక వాహనాలు అదుపుతప్పి వాగులో పడేది. వర్షా కాలంలో వాగుప్రవహించి వరదంతా రోడ్డును కమ్మేసేది. ఈక్రమంలో వస్రా నుంచి తాడ్వాయి మధ్యలో వాహనాల రాకపోకలు నిలిచిపోయేది. రాత్రిసమయంలో గత ఏడాది వాగు ఉప్పొంగింది పోలీసులు వెళ్లి వాహనాలను మేడారం మీదుగా మళ్లించేది, రెండురోజుల పాటు ఇబ్బందులు పడేది. అలాంటి ఇబ్బందులు ప్రస్తుత వర్షాకాలంలో రాకుండా ఒకవైపున మంత్రిసీతక్క, మరొకవైపున జిల్లాకలెక్టర్ దివాకర్ టి ఎస్ ఆదేశించారు. ఈక్రమంలో హైవే అధికారులు కదిలొచ్చి జలగలంచ వాగును సందర్శించారు కాంట్రాక్టర్ ముందుకు వచ్చి పనులకు పూనుకున్నారు. వారానికి పైగరోజులపాటు పనులు సాగాయి వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది, ఆ నీటినివేరొవైపుకు ఇసుక కట్టలతో మళ్లించారు గోడనిర్మాణం పనులు పూర్తయ్యాయి. వాహనాలు బోల్తాపడటం, వరద ముంపును నిరోధించుటకు వీలుకలిగిందని హైవే అధికారులు అన్నారు. ఈపనులుచేపట్టేందుకు ఏకాంట్రాక్టర్లను అడిగినా ముందుకు రాలేదన్నారు ఇందిరానగర్ కు చెందిన సీనియర్ కాంట్రాక్టర్ జలగలంచ వాగు పనులకు పూనుకున్నారు హైవే అదికారుల బృందం వాగును సందర్శించి పనులను పరిశీలించారు. ఏటూరునాగారం వెళ్లెక్రమంలో కలెక్టర్ వాగుపనులను పరిశీలించి ప్రశంసించారు జలగండం తాత్కాలికంగా ఉపశమనం కలిగించినట్లయింది.ఇటు వాహనాలకు బోల్తాపడకుండా, అటువారద వంతెన పైకిరాకుండా నివారించుటకు వీలుగా ఉంటుంది.

## జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టీల్ గ్లాసుల అందచేత

చిట్యాల, జులై 18, ప్రభాతవార్త స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల జూనియర్ అసిస్టెంట్ డి కుసుమ తన భర్త గుండా అరవింద్ జ్ఞాపకార్థం స్టీల్ గ్లాసులు, బిస్కెట్ ప్యాకెట్లను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి మాధవి, ఉపాధ్యా యులు సిహెచ్ శ్రీనివాస్, ఏ పద్మజ, కోణం శ్రీనివాస్, ఏ కవిత, ఎన్ సైదులు, జె మంజుల, సిహెచ్ శంకర్, ఎండి సాదిక్, ఎం జానకి, ఎం సౌమ్య, ఎం తిరుమల తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కట్టంగూర్, జూలై 18, ప్రభాతవార్త



సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు భారీ కేక్ కట్ చేశారు. కార్య క్రమంలో ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఊటుకూరి ఏడు కొండలు, పిఏసిఎస్ మాజీ చైర్మెన్ నూక సైదులు యాదవ్, జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, చిట్యాల రాజిరెడ్డి, చింత నాగార్జున, ఊటుకూరి నాగేష్, తండు సోమయ్య, నిమ్మనగోటి శివ, గద్దపాటి యాదగిరి, నిమ్మనగోటి తెలంగాణ వెంకన్న, చింత దనరాజ్, ఆగమయ్య, కట్టా శంకర్, బాలు, యాదగిరి, సుధాకర్, క్రాంతి, నర్సింహ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ

**అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం...**
**ఫామ్ఆయిల్ పంటతో పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ..**
**రైతులందరికీ ప్రభుత్వం ఆసరా.రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని,గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి, అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వలేదని,రాష్ట్రంలోని రైతులందరికీ ప్రభుత్వం అండగా నిలిచి, వివిధ పంటలు పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని, ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం గోవిందరావు పేట మండలంలోని చల్వాయి గ్రామంలో పామాయిల్ పంట సాగు చేస్తున్న రైతులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర ల తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పామాయిల్ పంట సాగు చేయడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, పామాయిల్ పంట వేసిన పొలంలో ఇతర పంటలు వేసే అవకాశం ఉందని రెండు పంటల ద్వారా రైతుకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. జిల్లాలో పండించిన పామాయిల్ గింజలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా ములుగు మండలం జంగాలపల్లి గ్రామ సమీపంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం,దేశంలోని ప్రజలందరూ సంతోషంగా ఉంటారని, ప్రకృతి కలుషితం కాకుండా చెట్లను కాపాడుకోవాలని తెలిపారు. గోవిందరావుపేట్ మండలంలో 70 ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేయడం హర్షించదగ్గ విషయమని, ఐదు (5) ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతు బండమీది కుమారస్వామికి శుభాభినందనలు తెలిపారు.నాలుగు(4) సంవత్సరాలు ఆయిల్ ఫామ్ తోటలు కాపాడితే 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం ప్రతినెల వస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలలను కె ఎన్ బయోసైన్స్ కంపెనీ కొని ఒక టన్నుకు రూ.17,463/నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని రైతులను మంత్రి కోరారు.రానున్న రోజులలో రైతులను ఒప్పించి పామాయిల్ పంట సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రకాల నేలాల్లో సాగు చేయవచ్చని, బై బ్యాక్, ఏర్పాటు చేయగల పంట ఆయల్ ఫామ్ అని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కూడా జిల్లా మంత్రి చొరవ వల్ల మంజూరు కావడం జరిగిందని తెలిపారు.!! ఆయిల్ ఫామ్ సాగును ఈ జిల్లాలో 200223వ సంవత్సరంలో 820 ఎకరాలు 20232024 సంవత్సరంలో 834 ఎకరాలు 202425 వ సంవత్సరంలో 99 ఎకరాలు ఇప్పటివరకు ఈ సంవత్సరం 246 ఎకరాలు సాగు చేయడం జరిగిందని, నాలుగో సంవత్సరంలో మొదటి కోత 2 !! 3 టన్నుల దిగుబడి, ఏడవ (7) సంవత్సరం నుండి (10) పదవ సంవత్సరం వరకు, పది టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. మండలంలో (29,332 )జనాభా ఉన్నారని, మండల వ్యాప్తంగా( 32 )రేషన్ షాప్ లు ఉన్నాయని, ప్రస్తుతం మండలంలో (10026), రేషన్ కార్డు లబ్ధి దారులు అర్హత కలిగి ఉన్నారని అన్నారు. ప్రజా పాలనలో భాగంగా(2631) రేషన్ కార్డ బ్ధిదారులు అప్లై చేసుకున్నారని అన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం చలవాయి పిఎస్ఆర్ గార్డెన్స్ వద్ద హరిత హారం లో భాగంగా మంత్రి సీతక్క కలెక్టర్ తో కలిసి మొక్కలను నాటారు. మండల లోని,294 నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు రేషన్ కార్డు పత్రాలను మంత్రి సీతక్క అందచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి, డి. సంజీవ రావు, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్, ఏటూర్ నాగారం డివిజన్ ఉద్యాన అధికారి కోపిరి లావణ్య, తహసిల్దార్ సృజన కుమార్, ఎంపీడీవో ఇంచార్జ్ మమత,ఏఈఓ గోపాల్ రెడ్డి, ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ స్టాఫ్!! సురేష్, ఆర్.ఐ. రాజు, సుధాకర్,రేషన్ షాప్ డీలర్లు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పెండెం శ్రీకాంత్, పులిగుజ్జు వెంకన్న, గొంది కిరణ్, భూక్య సుమలత, జెట్టి సోమయ్య, బద్దం లింగారెడ్డి, తండా కృష్ణ, ఏనుగు శేఖర్ రెడ్డి, ఆయిల్ ఫామ్ రైతులు రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందచేత.


*మంగపేట జులై18, ప్రభాతవార్త.*



జెడ్ పీ హెచ్ ఎస్ కమలాపురం పాఠశాల విద్యార్థులకు ఎన్ ఆర్ ఐ పడుచూరి మోహన్ చౌదరి మంగపేట మండలానికి చెందిన జ్వాలా ట్రస్ట్ ద్వారా 20జతలు స్పోర్ట్స్ యూనిఫామ్ లు అందించారు. ఈ కార్యక్రమం లో జ్వాలా ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ ద్వారా ఎన్ ఆర్ ఐ మోహన్ చౌదరి స్పోర్ట్స్ యూనిఫామ్ ఇవ్వడం సంతోషం అన్నారు. జ్వాలా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్ మాట్లాడుతూ మా ఫ్రెండ్ చెప్పగానే స్పందించి మా ఊరు విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందించడం చాలా గొప్ప విషయం అని, పడుచూరి మోహన్ మరెన్నో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలనీ కోరారు. ఈ సందర్బంగా హెడ్ మాస్టర్ గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పడు చూరి మోహన్ చౌదరి విదేశాలలో ఉన్నప్పటికీ సొంత రాష్ట్రము కానప్ప టికి ఫ్రెండ్ మాట చెప్పగానే కమలాపురం విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ ఇవ్వడం చాల సంతోషం. ప్రభుత్వ పాఠశాల లు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం మాత్రమే కాకుండా పడుచూరి మోహన్ చౌదరి లాగా దాతలు ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థు లకు జ్వాల ట్రస్ట్ వారిచే స్పోర్ట్స్ యూనిఫామ్ అందించారు. విద్యార్థులు జ్వాలా ట్రస్ట్ వారికి పడుచూరి మోహన్ చౌదరికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమం జ్వాలా ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ ఉపాధ్యాయులు ప్రసాద్ నర్సింహా రావు రాజేశ్వర్ రావు వేణుమాధవ్ రెడ్డి రమేష్ బులక్షి మ్మ మోలాలి జ్వాలా ట్రస్ట్ సభ్యులు సమ్మారావు అశోక్ విద్యార్థులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓగా శ్రీనివాస్

*ఏటూరునాగారం: ప్రభాతవార్త జులై 18:*



ఏటూరునాగారం నూతన ఎంపీడీఓగా చిర్రవేణి శ్రీనివాస్ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం బాధ్యతలు చేపట్టారు. శ్రీనివాస్ హనుమకొండ జిల్లా నడికుడ మండల ఎంపీడీఓగా పనిచేస్తూ బదిలీపై ఏటూరునాగారం వచ్చారు ప్రస్తుత ఎంపీడీవో గా పని చేస్తున్న రాజ్యలక్ష్మి మ్మ గత నెలలో పదవి విరమణ పొందడంతో ఆస్థానంలో శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టగా సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు గతంలో శ్రీనివాస్ ఇక్కడ ఎంపీఓగా పనిచేసిన అనుభవం ఉంది.

# ఊసేత్తని ఊరట్టం తూముల వాగుపనులు

**ఊరట్టం తూముల వాగు కరకట్ట నీర్మాణం గాలికేనా**
**అధికారులు పరిశీలన చేసి వెల్లెను జాడేది,**
**వర్షాలు లేవని పట్టించు కోవడం లేదనే ఆరోపనలు,**

**మేడారం ప్రభాతవార్త (జూలై 18)** వరదముంపు గ్రామాల్లో వాగులకు కరకట్టలను నిర్నించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశ్చింది. మండల స్పెషల్ అధికారులు, ఎం ఐ అధికారుల బృందం పరశీలించింది. ఈ క్రమంలో మండలంలోని ఊరట్టం గ్రామాన్ని ఎం అధికారూల బృందం సంద ర్శించారు, ఊరట్టం సమీపంలోని తూముల వాగుప్రవాహం రోడ్డుపై పడకుండా రోడ్డువెంబడి గోడను లేదా కరకట్టను నీర్మిస్తె నివారణ అవు తుందని, బావించిన అదికారులు నిశ్చయించారు. గ్రామస్తులతో మాట్లాడారు గోడకుబదులుగా కరకట్టను నిర్మించాలని సూచించారు.ఈపనులకు నిదులు మంజూరి కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెల్సింది నిదులుమంజూరి కాగానే టెండర్లు వేద్దామని అదికారులు ఊహించినట్లు తెల్సింది .అనంతరం వర్షాలు కురవకపోవడం, ఎండలు కాస్తున్నాయి. ఈక్రమంలో ఊరట్టం వాగుపనులను అధికారులు ఊసేత్తడం లేదనె విషయం కాస్తా ఆనోటా, ఈనోటా అంతటా పాకింది గురువారం రాత్రి కుండపోతగా మండల వ్యాప్తంగా వర్షం కురిసంది, మళ్లీవర్షాలు మోపై వాగులు ప్రవహిస్తె కరకట్ట కాదుకథా కంకవణం కూడాతేలేకపోతారు అని ఊరట్టం గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా ఎం ఐ అధికారులు ఉలుకూ పలుకు లేకుండా పట్టించుకోకుండా ఉంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు దృష్టిపెట్టి పనులపై ముందడుగు వేయాలని కోరుతున్నారు.



## ఘనంగా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

*చిట్యాల, జులై 18, ప్రభాతవార్త*



మాజీ మంత్రి గుంతకల్ జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పోన్నం లక్ష్మయ్య గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కురెల్ల లింగస్వామి, కోనేటి ఎల్లయ్య, జిట్టా శేఖర్, ఆవుల ఆనంద్, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, కంభంపాటి నరసింహ, రామగిరి జనార్దన్ రావు, మదురి రవీందర్ రావు, కన్నయ్యచారి, కూనూరు శంకర్, రాములు, నారాయణరెడ్డి,పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి సైకిల్ అందజేత

**ఏటూరునాగారం ప్రభాతవార్త :** స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మండల కేంద్రానికి చెందిన బబులోజు భవాని అనే నిరుపేద విద్యార్థినికి 1992 93 విద్యా సంవత్సరంనకు చెందిన పూర్వపు విద్యార్థులు భవాని ఆర్థిక పరిస్థితిని గమనించి గురువారం మిత్ర బృందం ఆధ్వర్యంలో భవానికి సైకిల్ బహుకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవాని ప్రతిరోజు రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ పాఠ శాలకు వస్తుండడం, తండ్రి లేకపోవడం, కుటుంబ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో వారి స్థితిగతులను గమనించి 5500 విలువగల నూతన సైకిల్ అందజేయడం జరిగిందని తెలిపారు . ఈ సంవత్సరం పదవ తరగతిలో ఉన్నత ఫలితాలు సాధించిన వారికి తమ మిత్రబృందం ఆధ్వర్యంలో 5000 రూపాయల నగదు బహుమతిని అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సప్పిడి రాము, కొట్టె పాపారావ్, బట్టు రమేష్, ముక్కెర లాలయ్య, ముక్కెర చిన్న లాలయ్య, పాస్టర్ పైడిపెల్లి ఎల్లేష్, బుక్క సురేష్, మరగాని రాజు తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు మండల నూతన కమిటి ఎన్నిక

దుగ్గొండి, జూలై 18, ప్రభాతవార్త

సిఐటియు మండల శాఖ అధ్యక్షుడిగా ముస్కురాజును కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని గిర్నిబావిలో సిఐటియు సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడిగా పోలోజు రాంబాబు ప్రధాన కార్యదర్శి వేముల భగవాన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీరామోజు బిక్షపతి, కోశాధికారి కొత్తపెల్లి రమణాచారి, ప్రచార కార్యదర్శి సంకెళ్ల స్వామి, కమిటి సభ్యులు విడుదల రమేష్, గాదం రాజాలు, చాపర్తి నర్సయ్య, క్రాంతి, ఎలగొండ లింగమూర్తిలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల శాఖ అధ్యక్షుడు ముస్కు రాజు మాట్లాడుతూ నా






ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. సంఘాన్ని బలోపేతం చేసే విధంగా నిరంతరం పాటుపడుతామన్నారు.

**-సిఐటియు జిల్లా అధ్యక్షుడిగా పుట్టపాక రాజేందర్...**

సౌఐటియు జిల్లా ఉపాధ్యక్షుడిగా పుట్టపాక రాజేందర్‌ను కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని గిర్నిబావిలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞత తెలిపారు. ఈ ఎన్నిక సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తామన్నారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలు చెల్లించాలి

దుగ్గొండి, జూలై 18, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలు వెంటనే మంజూరి చేయాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలలో డీటీఎఫ్ సభ్యత్వం నమోదు శుక్రవారం నిర్వహించారు. అనంతరం నాచినపల్లి ఉన్నత పాఠశాలలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలు మంజూరి చేయాలన్నారు. పిఆర్‌సి కమిటిని వెంటనే నియమించి మార్కెట్ ధరల ప్రకారం ప్రకటించాలన్నారు. బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించి వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలన్నారు. విద్యార్థుళ సంఖ్యను కాకుండా తరగతుల వారిగా ఉపాధ్యాయులను నియమకాలు చేపట్టాలన్నారు. ఈ సభ్యత్వం నమోదులో డీటీఎఫ్ మండల అధ్యక్షుడు రావుల దేవేందర్, ప్రధాన కార్యదర్శి శ్యామ్‌ప్రసాద్, జిల్లా కౌన్సిలర్ భద్రయ్య, సీనియర్ సభ్యుడు నరేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

దుగ్గొండి, జూలై 18, ప్రభాతవార్త



ఈ వర్షాకాలంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వం బాలుర హాస్టల్‌లో శుక్రవారం విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. వేడిపదార్థాలు తీసుకోవాలన్నిరు. కాచిపడపోసిన నీరు త్రాగాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.భరత్‌కుమార్, సీహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, వార్డెన్ వెంకటరాజ్యం, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఏఎన్ఎం సరస్వతి, ఆశా కార్యకర్తలు సునిత, సరళ, రాధిక విద్యార్థులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల సంఘం ఆధ్వర్యంలో వైద్య శిబిరం

చెన్నారావుపేట, జూలై 18, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలోని వయో వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డా.పర్వీన్ మినాజ్ ఆధ్వర్యంలో సుమారు 95మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ పురాతన కాలం నుంచి వస్తున్న ఆయుర్వేద శిబిరం ఎంతో గొప్పదన్నారు. తమ చుట్టునే ఎన్నో ఔషద మొక్కలు ఉన్నాయన్నారు. ప్రజలు మెరుగైన వైద్యం కోసం ప్రకృతిని కాపాడుకోవాలన్నారు. రసాయన మందులు వాడటాన్ని తగ్గించాలన్నారు. వయో వృద్ధులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సంఘంగ అధ్యక్షులు ఈగ సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, వరంగంటి కుమార స్వామి, చందుల కృష్ణమూర్తి, తాళ్లపెల్లి కొమ్మాలు, వరంగంటి మల్లయ్య, గట్ల కృష్ణ, సాంబయ్య, సిద్ద కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కళ ఫలించిన వేళ

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్**

చెన్నారావుపేట, జూలై 18, ప్రభాతవార్త



దశాబ్దాల కాలంగా పేద ప్రజలు ఎదురుచూసిన రేషన్ కార్డుల కళ నేడు ఫలించిందని మండల అధ్యక్షుడు సిద్దెన రమేష్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అర్హులైన పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరి చేసింది. అట్టి కార్డులను పలు గ్రామాల లబ్ధిదారులకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నేడు ప్రతి పేదవాడు సంతోష పడాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇన్నేండ్లుగా రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలు వస్తున్నాయన్నారు. ఇలాంటి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు మొగిళి వెంకటరెడ్డి, తప్పెట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్‌యాదవ్, ఉపాధ్యక్షులు ఈర్యనాయక్, మల్లారెడ్డి, చెవ్వ వెంకన్న, భూక్య మోహన్‌నాయక్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, అమిరోద్దిన్, బండి హరీష్, పురం రాంబాబు, మజ్జిగ రాంబాబు, బొంత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భారతనాట్య అవార్డు పొందిన రామారపు ధనశ్రీకి ఘనసన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 18 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆచార్య ఈసం నారాయణ అధ్యక్షతన రామారపు ధనశ్రీకి సన్మానం చేశారు. రామారపురాజు, సంధ్య ల మొదటి సంతానం అయిన ధనశ్రీ చిన్నప్పటినుండి నాట్యంపై ఆసక్తి తో భారతనాట్యం నేర్చుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్టాలలోనే కాకుండా భూటాన్ దేశంలో కూడా ప్రదర్శన చేశారు. ధనశ్రీ చేసిన ప్రదర్శనకు ఆ దేశంలోని తింపునగర బౌద్ధ ఆలయంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో ఆమె కూచిపూడి నాట్య ప్రదర్శన అందరిని అబ్బురపరిచింది. అందుకు గాను భూటాన్ భారత నాట్య అవార్డు పొందింది. భవిషత్తులో ఇలాంటి ప్రదర్శనలు అనేకం ఇవ్వాలని ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్ల శ్రీనివాస్ కోరారు. ధనశ్రీని కాకతీయ యూనివర్సిటీ విశ్రాంతి భవనంలో సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో కిరణ్, దయాకర్, ప్రతాప్, మొగిలి, ప్రకాష్, భాస్కర్, సేవ్య తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల బారులు

చెన్నారావుపేట, జూలై 18, ప్రభాతవార్త



యూరియా కోసం రైతులు బారులు తీరుతున్న దుస్థితి మండలంలోని పలు గ్రామాల్లో నెలకొంది. గురువారం రాత్రి ఓ మోస్తారు భారీ వర్షం మండలంలో కురిసింది. దీంతో ఆయా గ్రామాల్లో రైతులు పంట పొలాలకు వేసేందుకు యూరియా కోసం సిద్ధమయ్యారు. దీంతో మండలంలోని కోనాపురం గ్రామంలో యూరియా కోసం ఉదయమే రైతులు బారులు తీరారు. కోనాపురంతో పాటు పలు గ్రామాల్లో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. మహిళలు, పురుషులు, వృద్ధులు అనే తేడా లేకుండా భారీ సంఖ్యలో తరలివచ్చి వరుసలో ఉండిపోయారు. అప్పటికే యూరియా పంపిణి చేస్తుండటంతో వారంతా ఆతృతగా ఎగబడిపోయారు. దీంతో కోనాపురంలో రైతులు కిక్కిరిసిపోయి గందరగోల పరిస్థితి నెలకొంది. కాగా రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ముందస్తుగానే ఎరువుల నిల్వలు ఉంచాల్సి ఉండిపోయి ఇలా చేయడం సరికాదంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పదించి పూర్తి స్థాయిలో ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో గోరింటాకు మహోత్సవం!

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 18 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, మహిళా ఉద్యోగస్తులు గోరింటాకు మహోత్సవ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ భారతీయ ప్రాచీన సాంప్రదాయాలలో భాగంగా ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం సాంప్రదాయ బద్ధం గా వస్తుందని, ఇది సాంప్రదాయమే కాకుండా సైన్స్‌పరంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి, శ్రీలత, రమేష్, చందర్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుదాం

**వరంగల్ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి**


**ప్రతి ఒక్కరూ తమ తల్లి లేదా పిల్లల పేరుమీద మొక్కలు నాటాలి**

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త



మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనమందరం తీసుకుందామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలల ప్రాంగణంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమంలోమంత్రి కొండ సురేఖ, నగర మేయర్ గుండు సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 1951 సం.లో వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారని, అప్పటినుండి ప్రతి సంవత్సరం జూలై మాసంలో వనమహోత్సవం నిర్వహిస్తూ గత సంవత్సరం 75 వసంతాలు పూర్తి చేసుకున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటడమే ప్రతిష్టాత్మక వన మహోత్సవ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల పౌరులకు తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని చేసిన విజ్ఞప్తిని ప్రతిధ్వనిస్తూ మంత్రి అన్నారు. ముఖ్యంగా తల్లులు తమ పిల్లల పేర్ల మీద కూడా చెట్లు నాటాలని మంత్రి కోరారు. మనం మన సొంత పిల్లల మాదిరిగానే చెట్లను పెంచితే తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆకుపచ్చ తెలంగాణ అవుతుందన్నారు. మనం మొక్కలను జాగ్రత్తగా చూసుకుంటే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు. గత సంవత్సరం 95!! మొక్కలు నాటడం జరిగిందని, ఈ సంవత్సరం వన మహోత్సవంలో సంబంధిత శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా 100!! మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలను నాటి గిరిజనులకు ఉపాధి కల్పించే దిశగా ప్రణాలికలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చెట్లను నరకడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ఏర్పడుతుందని, సమయానికి వర్షాలు కురవని, అనధారికంగా చెట్లను నరకడం క్షమించదగని నేరమని మంత్రి అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భయంకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యార్థి దశ నుండే ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించుటకు జిల్లా యంత్రాంగం, బల్దియా ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించుటకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరిగే ముప్పు గురించి ప్రజలను చైతన్యం కల్పిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించేందుకు మనమందరం కలసికట్టుగా మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు కృషి చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ బల్దియా తరఫున పెద్ద ఎత్తున అవెన్యూ , సెంట్రల్ మీడియన్, పార్కులలో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ స్థలాలు, చెరువులు కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించే విధంగా మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి, మేయర్, కలెక్టర్ అధికారులు ప్రజలు విద్యార్థులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కల నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాఖ అధికారి అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్ పోశాల పద్మ, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, సంబంధ శాఖల అధికారులు, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు పరశురాములు, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ వార్త

## హన్మకొండలోని జూ పార్క్ ను మరింత అభివృద్ధి చేస్తాం

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాదు నుంచి తెచ్చిన తెల్ల పులిని ప్రజల సందర్శనార్థం విడుదల**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త





వరంగల్ హంటర్ రోడ్ లోని కాకతీయ జూలాజికల్ పార్క్ లో నిర్మించిన టైగర్ ఎన్ క్లోజర్ నందు, నెహ్రూ జూలాజికల్ పార్క్ హైదరాబాద్ నుండి తీసుకువచ్చిన తెల్లపులిని అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రజల సందర్శనార్థం ఎంక్లోజర్ లోకి శుక్రవారం విడుదల చేయడం జరిగింది. అలాగే జూలోని జంతువుల సమాచారం తెలుసుకొనుటకు ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్స్, చాట్ బాట్ మరియు వన మహోత్సవం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... జూలోని జంతువులను దత్తత తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, జూ పార్కును మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలని కోరారు. జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్, జూ పార్క్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ ఎల్బీనగర్ లోని ఏ వన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల్లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 100 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ. 2.41 కోట్ల వడ్డీలేని రుణాలు, 98 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ.12.46 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులు, 2690 లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటుగా రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరు మీద అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగని, ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు మహిళ లక్ష్మీ ్మ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందుతున్నాయన్నారు. ఉచిత బస్సు సౌకర్యం ద్వారా దేవాలయాలకు భక్తులు రావడం వల్ల దేవాదాయ శాఖకు రూ.176 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని మంచి ఆశయంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపులు నిర్వహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలు ఏర్పాటు ప్రభుత్వం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి ఆర్థిక లబ్ధి కలిగించే పథకాలను కూడా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయాలనే సదుద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. హైదరాబాద్ లోని శిల్పారామం లో వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని తెలంగాణ మహిళలకు అప్పగించి మహిళా శక్తి బజారును ఏర్పాటు చేయించినట్లు మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడి సొంతం అయ్యేలా కట్టిస్తున్నామని, అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. ఒక్కొక్క ఇందిరా మహిళా శక్తిభవనాన్ని ఐదు కోట్ల రూపాయలతో ప్రభుత్వం నిర్మిస్తున్నదని ఆన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్ళుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో మహిళలకు పాడి గేదెలు పెరటి కోళ్ళు, పౌల్ట్రీ మదర్ యూనిట్లు సంచార చేపల వ్యాపార కేంద్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల స్థాపన వంటి అనేక సేవలను జిల్లాలో మహిళా సంఘాల ద్వారా అందజేస్తున్నామని తెలిపారు. అంతకుముందు విద్యార్థులచే ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి .అనంతరం మహిళ సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వివిధ రకాల చేనేత ఉత్పత్తులు, తినుబండారాలు తదితర స్టాల్స్ లను మంత్రి, మేయర్, కలెక్టర్ పరిశీలించారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఏసిపి శుభం, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిఎస్ ఓ కిష్టయ్య, ఆదనవు కమిషనర్ జోనా, కార్పొరేటర్లు మహమ్మద్ ఫుర్ఖాన్ కావేటి కవిత పల్లం పద్మ గుండు చందన పూర్ణచందర్, మరుపల్ల రవి, చింతాకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ పోశాల పద్మ , ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# సాధికారిక దిశగా మహిళలు- ప్రతీ మహిళ కోటీశ్వరులు కావాలి

## - మహిళశక్తి సంబరాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సాధికారిక దిశగా కొనసాగుతున్న నియోజకవర్గంలోని ప్రతీ మహిళ కోటీశ్వరురాలు కావాలని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకాంక్షించారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ పట్టణంలోని సిరిపురం గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గస్థాయి ఇందిర మహిళశక్తి సంబరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరిపాల్గొని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లతో కలిసి సభను ప్రారంభించారు. ఈసందర్భంగామహిళ శక్తి సంబరాలు పురస్కరించుకుని అతిథులు కేక్‌ను కట్ చేయించి మహిళలకు తినిపించారు. అనంతరం మహిళ సంఘాల ఆధ్వర్యంలో విజయవంతంగా ప్రగతిలో కొనసాగుతున్న పలువురు తాము చేపడుతున్న కార్యకలాపాలను వివరించారు. మరింత ప్రోత్సాహాన్ని అందిస్తే పరిశ్రమల స్థాపనకు సంసిద్ధత వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలని ఆకాంక్షించారు. ఒక మహిళ తన కుటుంబంకోసం తన అభివృద్ధి కోసం 50వేలు సంపాదించడమే కాక తనతోపాటుగా నలుగురికి ఉపాధి చూపెట్టడం గొప్ప విషయం అన్నారు. మహిళలు సాధికారిక దిశగా కొన సాగుతుండడంతో ప్రభుత్వం కూడా అత్యంత మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం చేపట్టే ప్రతీపథకం మహిళల పేరుతోనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. తన నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రతి మండలంలోనూ బస్సు, పెట్రోల్ బంక్, సోలార్ పవర్ ప్లాంట్ వంటివి తప్పనిసరిగా మంజూరు చేయిస్తానన్నారు. సంఘ సభ్యురాలుగా ఉన్నవారికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కుటుంబంలోని వారు ఆకస్మికంగా చనిపోతే 10లక్షలు బీమా అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా ఆ మహిళ పేరుపై రెండు లక్షల రుణం ఉంటే మాఫీ చేయడం జరుగుతుందన్నారు. మీలో ఉన్న శక్తిని సమాజం గుర్తించిందన్నారు. మండల సమాఖ్య భవనాలు నిర్మాణాలకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సంపాదనతో పాటు పిల్లల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని, చెడు వ్యసనాలకు బానిస కానీయరాదన్నారు. వారిని క్రమశిక్షణలో పెడుతూ ఉన్నత చదువులు చదివించాలన్నారు.





### - మహిళా సంఘాల కార్యకలాపాలు ప్రశంసనీయం..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జిల్లాలో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ మహిళా సంఘాల కార్యకలాపాలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లు అంటే మామూలు విషయం కాదని గ్రామానికే ఆదర్శ వ్యక్తులు అన్నారు. పాఠశాలలో అభివృద్ధి పనులు తమ పిల్లలు కోసమే చేపడుతున్నట్లుగా పూర్తి చేయటం మహిళా శక్తికి నిదర్శనంగా పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నిర్దేశించినట్లుగా పాఠశాలల ప్రారంభ దశలోనే నిర్ణీత సమయం కంటే ముందుగా స్కూల్ యూనిఫామ్ అందించడం మహిళా శక్తికి తార్కాణంగా తెలియజేశారు. మధ్యాహ్నం భోజనం పథకంలోనూ పేరెంట్స్ మీటింగ్‌లలో మహిళా సంఘాల పాత్ర వర్ణించరానిదన్నారు. ప్రతిమండలంలో ఇందిరా మహిళా క్యాంటీన్స్ ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. ఆగస్టు 15వ తేదీలోపు వనిత టీస్టాల్స్ 50వరకు లక్ష్యంగా రూపొందించామని, వనిత టీస్టాల్స్ లలో జిరాక్స్ సెంటర్, స్టేషనరీ వంటివి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళలు చదువు లేకుండానే వ్యాపారాలలో రాణించడం అద్భుతంగా ఉందని విద్య కొనసాగిస్తే మరింత అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. జిల్లాలో ఓటర్లలో సగభాగం మహిళలే ఉన్నారని, ప్రస్తుతం మహిళా సంఘాలలో ఉన్న మహిళల కంటే రెట్టింపు మహిళలు సంఘాలలో చేరవలసిన అవసరం ఉందన్నారు. ఆదిశగా మహిళా సంఘాలు కృషిచేసి వారి జీవితాలకు మార్గదర్శకులు అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య, ఆర్డీఓ డీఎస్ వెంకన్న, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి వసంత, డిపిఎం నళిని, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


జనగామ వార్త

## మతిస్థిమితం లేని వ్యక్తి దారుణహత్య

బచ్చన్నపేట, జూలై 18 ప్రభాతవార్త :



గుర్తు తెలియని దుండగులు మతిస్థి మితం లేని వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన బచ్చన్నపేట లో చోటు చేసుకుంది. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బచ్చన్నపేట లో మతిస్థిమితంలేని వ్యక్తి హత్య మృతుడు బత్తుల అలియాస్ దొంగ నర్సిరెడ్డి అలియాస్ రాజిరెడ్డి(52), పొరాజీపేట గ్రామం ఆలేరు మండలానికి చెందినవా డన్నారు. చిన్నతనంలో నుండి మానసికంగా బాధపడుతుండేవాడని, అప్పటినుండి ఎవరు పట్టించుకోకపోయేసరికి కొన్ని రోజులు వాళ్ళ అమ్మమ్మ దగ్గర పెంబర్తిలో ఉన్నాడని తెలిపారు. గత 25సంవత్సరాల నుండి బచ్చన్నపేటకు వచ్చి మతిస్థిమితం లేక షాపుల వద్ద అడుక్కుంటూ బస్టాండ్ సెంటర్లో గల ఉబేద్ యొక్క నూతన నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌లో రాత్రి సమయంలో పడుకునేవాడని, కాగా, గురువారం రాత్రి అదే బిల్డింగ్‌లో హత్యకు గురి కాగా ఈ విషయం తెలుసుకొని శుక్రవారం ఫిర్యాదురాలు అతని భర్తతో కలిసి బచ్చన్నపేట సెంటర్లో ఉన్న ఉబేద్ బిల్డింగ్ వద్దకు వచ్చి చూసేసరికి అతని మృతుడుని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్యచేశారని, ఆలింపూర్‌కుచెందిన మృతుడి చెల్లెలు వరలక్ష్మీ చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి, సంఘటన స్థలానికి బచ్చన్నపేట ఎస్సై హమీద్ నర్మెట్ట సీఐ అబ్బయ్య సిబ్బందితోపాటు హాజరై విచారణ చేపట్టారు. డాగ్‌స్క్వాడ్ క్లూస్ టీం ని పిలిపించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్య

బచ్చన్నపేట, జూలై 18 ప్రభాతవార్త :



మంచిర్యాలలో మైనింగ్ డిప్లొమా మూడవ సంవత్సరం చదువుతున్న పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపుతోంది. విద్యార్థి చింతల అక్షయ్ (20) జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి చెందిన ఆలింపూర్ గ్రామం నివాసి. తండ్రి నరసయ్య బోర్‌వెల్ వాహనంపై పని చేస్తుండగా, అక్షయ్ మంచిర్యాలలోని రెవెన్యూ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉండేవాడు. ఇంట్లో ఎవ్వరూ లేనిసమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడి తల్లిదండ్రులు ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు ఇవ్వలేదని పోలీసులు తెలిపారు. సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్న సబ్‌ఇన్‌స్పెక్టర్ ఫణిను మరిన్ని వివరాల కోసం 087126 85087 సంప్రదించవచ్చునని తెలిపారు.

## పాఠశాలలో వనమహోత్సవం

తరిగొప్పుల జూలై 18 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వనమహోత్సవంలో భాగంగా సోలిపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, చెట్లతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, పద్మావతి, కార్తీక్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ ఫోర్‌ట్వంటీలే..!

## - బీఆర్ఎస్-కాంగ్రెస్‌పార్టీ రెండు ఒక్కటే
## - స్థానిక సంస్థల ఎన్నికలకు రెడీగా ఉన్నాం
## - బీజేపీ కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయగా, కాంగ్రెస్‌పార్టీ ఫోర్‌ట్వంటీ హామీలతో అధికారంలోకి వచ్చి బీజేపీ పార్టీని అధికారంలోకి రాకుండా ఇరుపార్టీలు లోపాయి కారి ఒప్పందంతో అడ్డుకున్నాయని బీజేపీ కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్ అన్నారు. జనగామలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల లో అభివృద్ధి చేసి ఎన్నికలకు వెళ్తున్నాం అన్నారు, తాము స్థానిక సంస్థల ఎన్నికలకు రెడీగా ఉన్నామని అన్నారు, కాంగ్రెస్ బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఒక సవాల్ అని...ఏ గ్రామ పంచాయతీలో వెళ్లి అభివృద్ధి ఎవ్వరు చేశారో చూద్దాం అని అన్నారు. పది సంవత్సరాలు కాలంలో కేసీఆర్ తెలంగాణను సర్వ నాశనం చేసారని విమర్శించారు, అతి తక్కువ సమయంలో ప్రజా వ్యతిరేకత ఏర్పడ్డ పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ అని, ఇచ్చిన హామీలు అన్ని 420హామీలేనని అన్నారు బండి సంజయ్, తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మించి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందన్నారు. మరోపక్క ఫోన్ ట్యాపింగ్ చాలా దరిద్రం అని, ఫోన్‌ట్యాపింగ్‌తో కేసీఆర్ ఫుల్ ఎంజాయ్ చేశారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసి ఇప్పుడు మేము చేయలేదు అని చెప్పడం సిగ్గు చేటన్నారు. అలాగే రిజర్వేషన్‌ల పై మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్‌కు తాము వ్యతిరేకం కాదుకాని అందులో 10 శాతం రిజర్వేషన్ ముస్లింకి ఇస్తా అంటే మేము ఒప్పిలుకోమన్నారు. ముందుగానే ముస్లింలకు ఈడబ్ల్యూఎస్ కింద నేరంద్ర మోదీ ఇచ్చిన రిజర్వేషన్‌లో వారు లబ్దిపొందుతున్నారని, బీసీలకు నరేంద్రమోదీ 27శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం 42శాతంలో బీసీ రిజర్వేషన్ నుంచి పదిశాతం ముస్లింలకు కేటాయించడంతో అందులో ఉండే 32శాతంలో 27శాతం నరేంద్రమోదీ ఇచ్చిన రిజర్వేషనేనని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది ఐదుశాతమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలు, అభివృద్ధిని పక్కనపెట్టి పరస్పరం బూతులు తిట్టుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయని బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. ఈ పార్టీలు తిట్ల పురాణంతో



వార్తలకెక్కి, బీజేపీ అభివృద్ధి కార్యక్రమాలకు స్థానం లేకుండా చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ తిట్లతోనే పోటీ చేస్తాయేమోనని ఆయన ఎద్దేవా చేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, నిధులపై కాంగ్రెస్, బీఆర్ఎస్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. మోదీ ప్రభుత్వం 11ఏళ్లలో గ్రామాలకు ఇచ్చిన నిధులతో బీఆర్ఎస్ యొక్క 10ఏళ్ల, కాంగ్రెస్ 19నెలల పాలనలో జరిగిన అభివృద్ధిని పోల్చి చర్చించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలు రూ.2500 మహిళలకు, తులం బంగారం, స్కూటీ, రూ.4వేలపెన్షన్, 2లక్షల ఉద్యోగాలు వంటివి నెరవేర్చడంలో విఫలమైందన్నారు. బీఆర్ఎస్ 10ఏళ్ల పాలనలో సర్వనాశనం జరిగిందని ఆరోపించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మోదీ ప్రభుత్వం సాకారం చేస్తోందని, ఇది తెలంగాణ యువతకు ఉద్యోగాలు, పరిశ్రమల వృద్ధిని తెస్తుందని తెలిపారు. అయితే బీఆర్ఎస్ భూములు ఇవ్వకుండా ఆలస్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య "లోపాయికారీ ఒప్పందం" ఉందని, బనకచర్ల విషయంలో డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌లో బీఆర్ఎస్ దుర్మార్గాలను బయట పెడతామని తెలిపారు. ఇపుడు కాంగ్రెస్ కూడా ట్యాపింగ్ చేస్తోందని ఆయన ఆరోపించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తుల యూరియ మందు బస్తాల దందాను అరికట్టాలి

నర్సంపేట, జూలై 18, ప్రభాతవార్త



వ్యాపారస్తుల యూరియా మందు బస్తాల దందాను అరికట్టాలని ఏఐకేఎంఎం అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి అన్నారు. శుక్రవారం వారు ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట డివిజన్లో తదితర మండలాల గ్రామాలలో వడ్డీ వ్యాపారులు, రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని అమాయక ఆదివాసీ, గిరిజన రైతు కుటుంబాలను అప్పుల ఊబిలోకి దించి వారిని కోలుకోకుండా చేస్తున్నారని, నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టడం వలన దిగుబడి రాక రైతులు నష్టపోయినా కొనుగోలు బిల్లులు లేనందున నష్టపరిహారాన్ని అడిగే హక్కు కూడా వారికి లేకుండా పోతుందని అన్నారు. వ్యాపారులే రైతుల పాసు బుక్కులు తీసుకెళ్లి సొసైటి నుండి ఎరువులను తెచ్చుకొని వాటిని అదే రైతులకు అదనపు ధరకు విక్రయిస్తున్నారని, పురుగు మందులకు కలుపు మందులకు కూడా బిల్లులివ్వటం లేదని, వీటన్నిటికి అధిక ధరలు, అపరాధ వడ్డీలు వేసుకొని రైతు పంటను వీరే తీసుకొని అందులో నుండి రికవరీ చేసుకోంటున్నారని అన్నారు. పంట దిగుబడికి ఒకటి రెండు నెలల ముందు ఇచ్చే ఎరువులకు, పురుగుమందులకు కూడా ఆరు నెలల వడ్డీ తీసుకుంటున్నారని, పంటకు పెట్టుబడి పెడుతున్నందున రైతు పంటను వేరే చోట అమ్మనీయకుండా బయట మార్కెట్ కంటే క్వింటాకు 100, 200 తక్కువ రేటుకు వీరు పంటను కొంటున్నారని, అధిక వడ్డీ, అపరాధ వడ్డీతో సహా రాబట్టుకొని మిగిలిన డబ్బులకు కూడా సకాలంలో ఇవ్వకుండా నెలల తరబడి ఆలస్యం చేసి వ్యాపారులు రొటేషన్‌కు వాడు కొంటున్నారని విమర్శించారు. రైతులు బోర్ వేసుకోవాలంటే వ్యాపారస్తుడే బోరుబండిని మాట్లాడి వేయిస్తాడని, ఆ బోరుకు కావాల్సిన మోటారును ఈయనే ఇప్పిస్తాడని, వీటి ఖర్చులకు డబల్ రేటు వేసుకొని వాటిని వడ్డీ వేసుకొని రైతుల పంటల నుండి జమ చేసుకొంటాడని అన్నారు. వ్యాపారస్తుల దందాను అడ్డుకోవడానికి ఆందోళనలకు సిద్ధం కావాలని వారన్నారు. పార్టీ సంఘాల నాయకులు మల్లన్న, భద్రజీ, ప్రదీప్, రాజేందర్, అజయ్, వెంకటస్వామి, పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అధికారుల నిర్లక్ష్యం వల్లనే వ్యాపారులు ఎరువులు బ్లాక్ చేస్తున్నారు

నల్లబెల్లి, జూలై 18, ప్రభాతవార్త



వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే వ్యాపారులు ఎరువుల బ్లాక్ చేస్తున్నారని బీసీ హక్కుల సాధన సమితి మండల కోకన్వీనర్ మేడపల్లి రాజు అన్నారు. శుక్రవారం వారు ఎంపిడివోకి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన నల్లబెల్లిలో ఇటీవల ఎరువులు, పురుగుమందుల షాపుల యజమానులు యూరియా నిల్వలను దాచుకొని రైతులను ఇబ్బందులకు గురి చేస్తుంగా గత రెండు రోజుల క్రిందట రైతులే ఆ నిలువలను పట్టుకొని ఆందోళన చేయగా వ్యవసాయ శాఖ అధికారులు పోలీసు శాఖ అప్పుడు తనిఖీ చేసి కేసులు పెట్టినట్లుగా ప్రకటనలు చేశారన్నారు. ఎరువులు బ్లాక్ చేసిన కల్తీ పురుగు మందులు విక్రయించిన వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారి లైసెన్సులు రద్దు చేయాలని కోరారు. లేని యెడల రైతులతో కలిసి ఉద్యమం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి మండల కమిటీ నాయకులు మోటూరి హరీష్, ఎండి సద్దాం, కడియాల క్రాంతి, లక్ష్మణ్, వైనాల మధు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నర్సంపేట, జూలై 18, ప్రభాతవార్త



ఒక ఎకరా భూమి ఉన్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.19 వేలు రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేస్తుందని బీఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న గురిజాల గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతు భరోసా ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా రైతులకు ఎకరాకు రూ.19వేలు బాకీ ఉన్నదని అట్టి బాకీ ఉన్న రైతు భరోసా రూపాయలను వెంటనే రైతులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2023-24 రబీలో ఒక్కో ఎకరాకు రూ.7500 ఎగ్గొట్టారు. 2024-25 రబిలో ఒక్క ఎకరాకు రూ.7500 ఎగ్గొట్టారు. మూడు ఎకరాల లోపు ఉన్న రైతులకు ఎకరాకు రూ.6000 వేశారు. మిగతా రైతులకు ఎగ్గొట్టారు. 2024-25 వానాకాలంలో ఒక్కో ఎకరాకు రూ.1500 ఎగ్గొట్టారు. మొత్తం నాలుగు సీజన్లలో కలిపి ఒక ఎకరా భూమి ఉన్న రైతుకు రైతు భరోసా రూ.19వేలు ఎగ్గొట్టారని రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మోటూరి రవి, బండారి రమేష్, గడ్డం రాజు, అల్లి రవి, పోతు శంకర్, మంచిక దేవేందర్, పుప్పాల బిమయ్య, చిప్ప ప్రశాంత్, బండారి చిన్న, వెంకటేశ్వర్లు, బొల్లం భిక్షయ్య, సంగెం శ్రీకాంత్, చిప్ప రాజు, యశోద నర్సింగం, మినుముల దేవేందర్, కొక్కు బొందన్న, పిండి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ఖానాపురం, జూలై 18, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని ఐనపల్లి శివారులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం నెక్కొండ మండలం దేవునితండాకు చెందిన వాంకుడోతు వీరు తీజ్‌పండుగ సందర్భంగా అత్తగారింటికి భార్య పిల్లలతో కలిసి వచ్చి తీజ్ నిమజ్జనం కోసం గ్రామస్తుల అందరితో కలిసి సంగెం కాల్వ వద్దకు ఊరేగింపుగా వెళుతుండగా నర్సంపేట నుండి బుధరావుపేట వైపు వేగంగా వచ్చిన కోడి రాకేష్ వారిని ఢీకొట్టడంతో వీరు అక్కడిక్కడే మృతిచెందగా మరికొందరికి తీవ్ర గాయాలు అయ్యాయని ఎస్ఐ తెలిపారు. మృతుని భార్య బుజ్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి కూతురు, కుమారుడు ఉన్నారు.

## విద్యార్థులకు సామాగ్రి బహూకరించిన దాతలు

నల్లబెల్లి, జూలై 18, ప్రభాతవార్త



మండలంలోని నారక్కపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి విద్యార్థులకు షూస్ బహూకరించారు. అలాగే విద్యార్థులకు టై, బెల్టులను నారక్కపేట గ్రామ ప్రముఖులు వక్కల చంద్రమౌళి బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకై తన వంతు సహాయం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండబోయిన సదానందం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మన పాఠశాలలు కూడా పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించామని, కంప్యూటర్ విద్యని కూడా అందిస్తున్నామని, కంప్యూటర్ ల్యాబ్ కూడా ప్రారంభించి కంప్యూటర్ విద్య అందించే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గిరిజన తండాల్లో తీజ్ పండుగ వేడుకలు

చెన్నారావుపేట, జూలై 18, ప్రభాతవార్త

మండలంలోని పలు గిరిజన తండాల్లో తీజ్(బతుకమ్మ) పండుగ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ప్రతి యేట గిరిజనులు ఈ మాసంలో తీజ్ పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారు. ఆయా తండాల్లో గిరిజనులు ఎంతో సాంప్రదాయ బద్ధంగా వేడుకలు నిర్వహిస్తారు. ముఖ్యంగా గిరిజన యువతులో తమ కోరికలు నెరవేరి కుటుంబ సభ్యులంతా చల్లంగా ఉండాలంటూ గిరిజన దేవుళ్లను వేడుకుంటారు. తొట్టిల్లో ఉంచిన మొలకెత్తిన గోదుమలను తీసుకొని భక్తి శ్రద్దలతో వేడుకలు చేపట్టారు. బ్యాండు మేళాలు, నృత్యాలతో సందడి చేశారు. అనంతరం సమీపంలోని చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కాగా జల్లి తండాల్లో జరిగిన వేడుకల్లో కుల పెద్దలు కొర్ర మోహన్, శ్రీను, బాబు, భద్రు, మోహన్, స్వామి, జాత్రు, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

నల్లబెల్లి, జూలై 18, ప్రభాతవార్త



పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తతికాయల కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని రంగాపురం, నందిగామ, నల్లబెల్లి, రుద్రగూడెం, నారక్కపేట పాఠశాలలను సందర్శించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ వెంటనే చెల్లించాలని, ఉద్యోగ విరమ చేసిన వారికి రావాల్సిన వివిధ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డీఈవో పోస్టులను నూతన మండలాలకు ఎంఈవో పోస్టులను మంజూరు చేయాలని ప్రాథమిక పాఠశాలలకు పీఎస్‌హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షురాలు మర్రి అన్నాదేవి మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయునీలకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని, కేర్ టేకర్‌ను నియమించాలని సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి ఎస్‌కే రవూఫ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కత్తి కుమారస్వామి, ఎడవల్లి రాజిరెడ్డి, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి రూరల్, జూలై 18, ప్రభాతవార్త :
భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని ఆలయాలను సీజీఎఫ్ నిధులతో అభివృద్ధి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం రోజున ఉదయం భూపాలపల్లి మండలం ఆజంనగర్, గొల్లబుద్దారం గ్రామాలల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఆజంనగర్ గ్రామంలో రూ.10 లక్షలతో శ్రీ శివ కేశవస్వామి దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గొల్లబుద్దారం రూ.50 లక్షలతో శ్రీ రామాలయంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లబుద్దారంలో మాట్లాడుతూ... దేవాలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం రామాలయంలో ఎమ్మెల్యే మొక్కను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మార్వో శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి సీతక్కకు మహిళల ఘన స్వాగతం

### తొలిసారి మండల పర్యటన

చిట్యాల, జూలై 18 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) తొలిసారిగా చిట్యాల పర్యటనకు వచ్చారు. మహిళా మంత్రిగా వచ్చిన సీతక్కకు ఐకెపి, సెర్ఫ్ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు బతుకమ్మలు, మంగళ హారతులతో స్వాగతం పలికారు. మంత్రి సీతక్కను చూసేందుకు మహిళలు భారీ స్వాగత ర్యాలీలో పాల్గొన్నారు. స్వాగత ర్యాలీలో మంత్రి సీతక్క తో పాటు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వివిధ శాఖల అధికారు ఉన్నారు. సమావేశా నికి హాజరైన మంత్రి సీతక్క అశేష మహిళా సంఘాలను చూసి సమావేశానికి సకాలంలో హాజరు కాలేదని, మహిళా సంఘాలకు శిరసు వంచి నమస్కరి స్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి సీతక్క మాటలకు మహిళా సంఘాలు అవాక్కయ్యారు. అనంతరం సమావేశం యధావిధిగా కొనసాగింది.

## పచ్చదనం అంటే ఇదేనా...?

భూపాలపల్లి, జూలై18, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కోసం సింగరేణి యాజమాన్యం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టగా, జనవాసాల మధ్య పెరుగుతున్న పిచ్చిమొక్కలు, అక్కడ నుంచి వచ్చే దుర్వాసన మాత్రం పట్టించుకోవటం లేదు. సింగరేణి జీఎం కార్యాలయం ముందు గల ఎంసీ, సీటు క్వార్టర్స్ నుండి వచ్చే మురుగు నీరు కోసం పెద్ద సెప్టిక్ ట్యాంకును కట్టించారు. గతంలో ప్రతి వారం రోజులకు ఒకసారి చెట్లను నరకటంతో పాటు దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ తదితర చర్యలు చేపట్టేవారు. కాగా గత కొన్ని నెలల నుండి పారిశుద్ధ్య పనులు చేపట్టనందున పిచ్చిమొక్కలు పెరగటంతో పాటు దుర్వాసన వెదజల్లి పక్కన గల కారల్‌మార్క్స్ కాలనీ వాసులకు ఇబ్బంది కలిగిస్తుంది. ఒ వైపు వర్షాలు పడిన సమయంలో దుర్వాసన ఎక్కువగా రావటంతో పాటు దోమలు వ్యాపిస్తున్నాయి. దీంతో పలు కుటుంబాలు రోగాల బారిన పడుతున్నాయి. ఈ విషయంలో సింగరేణి అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

## పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త

పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు అందించాలని శుక్రవారం డిపివో కల్పనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతి ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని గ్రీన్ ఛానల్ ద్వారా సరైన సమయానికి వేతనాలు అందించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఆపరేటర్లు సంతోష్, అఫ్రోజ్, సతీష్, రాజేష్, సందీప్, శ్రీను, షబానా, స్వరాజ్‌లు పాల్గొన్నారు.



## రెడ్డి గాండ్ల మహిళా సంఘం ఆద్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

భూపాలపల్లి, జూలై18, ప్రభాతవార్త



రెడ్డి గాండ్ల మహిళా సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆద్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన 100 మంది మహిళలు భూపాలపల్లి పట్టణంలోని మిలినియం క్వార్టర్స్ కమ్యూనిటి హాల్‌లో ఉత్సాహంగా హాజరు కాగా పలు సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహించారు. పలు ప్రాంతాలకు చెందిన మహిళలు పరిచయ కార్యక్రమం నిర్వహించుకున్నారు. రత్నం భాగ్యలక్ష్మి, తోడే వసంత, బండం రాణి, సింగిరెడ్డి మహేశ్వరి, బొమ్మని మహేశ్వరి, చిన్నాల దీపిక, గంగిరెడ్డి సుజాత, తోడ విమల, గుడిసెల రాణి, జోష్న తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పిఆర్‌టీయుతోనే సాధ్యం

## జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి డిమాండ్

మహాముత్తారం, జూలై 18, ప్రభాతవార్త



గత రెండు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్నటువంటి జడ్పీ జిపిఎఫ్ బిల్లులు, సరెండర్ లీవ్ బిల్లులు, టి ఎస్ జి ఎల్ ఐ బిల్లులు, మెడికల్ బిల్లులు, ఇతర పదవి విరమణ పొందిన వారి బిల్లులు అన్ని తక్షణమే విడుదల చేయాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి ఉన్నత పాఠశాల మోడల్ స్కూల్ దొబ్బలపాడు స్తంభం పల్లి (పిపి) గిరిజన ఆశ్రమ పాఠశాల, బోర్లగూడెం, నిమ్మగూడెం, యామన్ పల్లి కేజిబివి మహాముత్తారం, మీనాజీ పేట ఉన్నత పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేశారు. మహాముత్తారం మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్ అధ్యక్షతన జరగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ హాజరై సంఘ నిర్మాణం కొరకు , రాష్ట్రంలో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పిఆర్టియు సంఘంలో సభ్యత్వం స్వీకరించాలని కోరారు. ఉపాధ్యాయులందరికీ వెంటనే క్యాష్ లెస్ హెల్త్ కార్డులను వచ్చేలా మన సంఘం కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి తెలిపారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే సిపిఎస్ రద్దు అయ్యేలా ముఖ్యమంత్రిని కలిసి సిపిఎస్ రద్దుచేసి వారికి పాత పెన్షన్ వర్తింపజేసేలా రాష్ట్ర సంఘం కృషి చేస్తుందని, అదేవిధంగా మిగిలిన సిపిఎస్ ఉపాధ్యాయులందరికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలియజేసిన విధంగా అందరికీ సిపిఎస్ విధానాన్ని రద్దుచేస్తూ , పాత పెన్షన్ విధానాన్ని అమలయ్యే లా ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి చేస్తున్నారని తెలియజేశారు. అంతేకాకుండా బదిలీలతో కూడిన పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే ప్రకటించాలని, తద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను మరియు గెజిటెడ్ హెడ్మాస్టర్ పోస్టులను లను భర్తీ చేయాలని కోరారు. ఉద్యోగులకు హక్కుగా 6 నెలలకు ఒకసారి రావాల్సిన డిఏలు 5 పెండింగ్ లో ఉండడాన్ని తప్పు పడుతూ, పెండింగ్లో ఉన్నటువంటి ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని, రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి పిఆర్సి ని , మంచి ఫిట్మెంట్ తో పిఆర్సి ప్రకటించి వెంటనే అమలు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర రవీందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, కుసుమ కృష్ణ మోహన్, జిల్లా బాధ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, పోతుల రమేష్, హనుమంత్ , మండల బాధ్యులు కొంకల గీతారెడ్డి, నాగరాజు, సుధాకర్ రెడ్డి, హనుమంతు, భాస్కర్, అయోధ్య లతోపాటు వివిధ మండల ,జిల్లా ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బస్ ప్యాకేజీ సదూపాయంను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి, జూలై18, ప్రభాతవార్త



భూపాలపల్లి బస్ డిపో నుండి ప్రయాణికుల సౌలభ్యం కోసం ప్రత్యేక ప్యాకేజీలను ఏర్పాటు చేయటం జరుగుతుందని డిపో మేనేజర్ ఇందు తెలిపారు. ఈనెల 28 నుండి కాణిపాకం, కాంచీపురం, తిరుపతి, శ్రీకాళహస్తీ ప్రత్యేక బస్ సర్వీస్‌ను నడిపించటం జరుగుతుందన్నారు. ఈ టూర్ ప్యాకేజీ టికెట్ ధర ఒకరికి రూ. 5300, ప్రయాణం చేయాలనుకునేవారు సీట్ బుకింగ్ కోసం 9701967519, 8801778959 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. వచ్చే నెలలో కూడా వారానికి ఒకటి చొప్పున టూర్ ప్యాకేజీలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా విజయవాడ, అన్నవరం, భద్రాచలం, పంచారామాలు, షిరిడి వంటి ప్రముఖ యాత్ర స్థలాలు ఉండనున్నాయన్నారు. 30 మంది ప్రయాణికులు ఉన్నచో వారి కోసం ప్రత్యేక బస్ ఏర్పాటు చేస్తామని డిపో మేనేజర్ ఇందు తెలిపారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికై కృషిచేస్తున్న ప్రభుత్వం

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:


రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక యశోదగార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు, బ్యాంకు లింకేజీ, రుణాల లోన్ భీమా పథకాలకు చెందిన చెక్కులను జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పోతో కలిసి పంపిణీ చేశారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇందులో భాగంగా మహిళలకు ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్‌లు, పెట్రోల్ పంపుల నిర్వహణ బాధ్యతను అప్పగించి వారికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని 4మండలాల సమాఖ్యలు, 204 గ్రామసంఘాలు, 5243స్వయం సహాయక బృందాలకు 55278మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్యాంకు లింకేజి ద్వారా 3033గ్రూపులకు 241.58కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని, 10652గ్రూపులకు 11.58కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. 2410 ఎంటర్‌ప్రైజెస్‌లు, 4ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్‌లు, 1మిల్క్ పార్లర్, మొబైల్ ఫిష్ విక్రయ కేంద్రం ఏర్పాటు, ఒక ఆర్టీసీ బస్సు మండలానికి మంజూరు అయిందని, నెలకు అద్దె రూ.69,468సంబంధిత మండల సమాఖ్యకు చెల్లించడం జరుగుతుందన్నారు. 35,206 స్కూల్ యూనిఫాంలు 241మంది మహిళలతో కుట్టించడం జరిగిందని, లోన్‌భీమా కింద 31క్లైమ్‌లకు గాను 27.43లక్షల రూపాయలు మంజూరి చేయడం జరిగిందని, సంఘ సభ్యురాలు ఏదైనా కారణంచేత మరణిస్తే ఆమె అప్పు గరిష్టంగా 2లక్షల వరకు మాఫీ చేయడం జరుగుతుందన్నారు. ప్రమాద భీమా కింద 4క్లైమ్‌లకు గాను రూ.40లక్షలు మంజూరి చేయడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌గా మహిళ సంఘ సభ్యులను నియమించి 34స్కూళ్లలో 2.98కోట్లకు సంబంధించిన నిర్మాణ, నిర్వహణ పనులను అప్పగించడం జరిగిందన్నారు. 14మార్కెటింగ్ సెంటర్ల ద్వారా రబీ-2025సీజన్‌లో 1.54లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం ద్వారా 50.84లక్షల నగదు కమిషన్ పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్‌డిఓ మధుసూదనరాజు, తహశీల్దారు రాజేశ్వర్, ఎంపిడివో, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మైనార్టీ విద్యార్థులకు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశం

మహబూబాబాద్ టౌన్,జూలై18,ప్రభాతవార్త:

తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ సెక్టార్‌లో మైనార్టీ విద్యార్థులు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశం కల్పించే విధంగా హైదరాబాద్‌లో నాన్-రెసిడెన్షియల్ కింద ఒక నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు మహబూబాబాద్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18నుండి ఆగస్టు 18వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఏదైనా సబ్జెక్టుల్లో డిగ్రీ/పీజీలో 50శాతం మార్కులతో పూర్తి చేసి ఉండాలన్నారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5లక్షలకు మించరాదని, అభ్యర్థుల వయస్సు 26సంవత్సరాల లోపు ఉండాలన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్/జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ కార్యాలయంలో ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు 9182540680నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## వ్యవసాయ పథకాలు, ఎరువుల లభ్యతపై సమీక్ష సమావేశం

**-జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు**

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై18,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని రైతువేదికలో వానాకాలం-2025కు సంబంధించి వివిధ వ్యవసాయ పథకాలు, ఎరువుల లభ్యత, పంపిణీపై శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పి.ఎం కిసాన్ పథకానికి సంబంధించిన రైతుల ఫర్మార్స్ రిజిస్ట్రేషన్ వెంటనే పూర్తిచేయాలని, రైతుభీమాకు సంబంధించి అర్హులైన చనిపోయిన రైతుల వివరాలు రైతుభీమా పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ పథకం కింద రైతులకు సబ్సిడిపై అందించిన వివరాలు, నేషనల్ మిషన్ ఆన్ ఆయిల్ సీడ్స్ ప్రాజెక్టు కింద సేకరించిన మట్టి నమూనాల వివరాలను ఆన్‌లైన్ చేయాలన్నారు. మండలంలోని రైతులకు యూరియాపై అవగాహన కల్పించాలని, ఎరువుల లభ్యతపై ఎటువంటి సమస్య లేదని, యూరియా రైతులకు అందుబాటులో ఉందని తెలిపారు. టెక్నికల్ ఏడిఎ మురళి, టెక్నికల్ ఏవో రాజు, మోహన్, విజ్ఞాన్, ఏఈవోలు పాల్గొన్నారు.

## దళితుల భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ టౌన్,ప్రభాతవార్త:




దళిత కుటుంబానికి చెందిన భూమిని ఆక్రమించుకున్న వారిపై ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమానాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత కుటుంబానికి చెందిన గద్దల మల్లయ్య, గద్దల ఎర్రమ్మలు గత కొన్నుండ్లుగా సాగుచేసుకుంటున్న సర్వే నెంబర్ 208, 208/సిలో 2ఎకరాల 8గుంటల భూమిని బిడ్డల పెళ్లిళ్ల కోసం ఆకుల జనార్దన్‌కు విక్రయించడానికి 2012లో బయానా రూపంలో 5లక్షలు మాత్రమే తీసుకున్నారని, కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా వారికి డబ్బులు కట్టకపోవడంతో వారు కోర్టును ఆశ్రయించగా నోటీసులు కూడా పంపడం జరిగిందన్నారు. తమ బిడ్డలపై రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమిని మాకు సమాచారం లేకుండానే కోర్టును మోసం చేసి ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఇట్టి భూమిపై సమగ్ర విచారణ చేపట్టి కోర్టును మోసం చేసిన ఆకుల జనార్దన్, కత్తుల ఎలందర్, ఎడ్ల మహేష్‌లపై కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సరిత, రాములు, నాగమ్మ, కృష్ణ, జ్యోతి, సోమోజీ, చంద్రశేఖర్, జవహర్‌లాల్, వెంకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేగాకు కేటీఆర్ పరామర్శ

కరకగూడెం,ప్రభాత వార్త:

మాతృవియోగంలో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావును, మండలంలోని కుర్నవల్లి గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) పరామర్శించి రేగా నరసమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కాంతారావుకు ధైర్యం చెప్పారు.ఆయన వెంట మాజీ మంత్రులు , రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,పలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌లన్నీ పెంచాలి

**- ప్రొ. పెదమల్ల శ్రీనివాసరావు**

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 18 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్‌లు రూ.6వేలకు అలాగే అన్ని రకాల పెన్షన్లు రూ.4వేలుపెంచాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో రాజకీయ భాగస్వామ్యం కల్పించాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.కాకతీయ యూనివర్సిటీ అతిథి గృహంలో వికలాంగుల సంఘం కేయూ ఇంచార్జ్ బోస్కొ నాగరాజు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిలుగా పాల్గొన్న డా. పుల్లా శ్రీనివాస్ డా.మామిడి లింగయ్య మాట్లాడుతూ ఖిఖి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు హామీలమీద హామీలు ఇచ్చి తీరాఅధికారంలో రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తోందని అన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు రూ.6వేలు అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత,గీత బీడీ కార్మికుల పెన్షన్ 4వేలు పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దానిని నిలబెట్టుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి పదవిభోగం అనుభవిస్తున్నాడే తప్ప పెన్షన్ దారుల కష్టాల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు.పెన్షన్ లు పెంచకపోతే లక్షలాది మంది పెన్షన్ దారులు కాంగ్రెస్‌కు దూరం అవుతారనిఅన్నారు. పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న హన్మకొండ జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని ప్రతి పెన్షన్ దారులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ, కేయూ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్, మాదిగ అద్దూరి లక్ష్మణ్ మాదిగ, తరుణ్ మాదిగ అధిక సంఖ్యలో వికలాంగులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన యాకయ్య

చిన్న గూడూరు జూలై18. ప్రభాత వార్త :



శుక్రవారం చిన్న గూడూరు నూతన ఎంపీడీవో గా కిన్నెర యాకయ్య బాధ్యతలు స్వీకరించాడు బదిలీలో భాగంగా నరసింహులపేట నుండి చిన్న గూడూరు కు బదిలీపై వచ్చినాడు చిన్నగూడూరు ఎంపీడీవో గా పనిచేస్తున్న రామారావు ఈమధ్య పదవి విరమణ చేయడంతో నూతన ఎంపీడీవోగా యాకయ్య చిన్న గూడూరు ఎంపీడీవో గా బాధ్యతలను స్వీకరించాడు బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపీడీవోకు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు

# తొర్రూరు వార్త

# మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

నెల్లికుదురు, జూలై 18, ప్రభాతవార్త

మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ మండలంలో అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. నెల్లికుదురు మండలంలో కేజీబీవీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. విద్యార్థినీ, విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు ఫలితాలు, విద్య బోధనలపై పరిశీలన చేశారు. 20252026 విద్యా సంవత్సరంలో మహబూబాబాద్ జిల్లాలోని అన్ని కేజీబీవీ లలో విద్యార్థుల అభ్యసనా స్థాయిలను పెంచడం కోసం ఈ క్రింది వినూతన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు అందులో భాగంగా1. ఖాన్ అకాడమీ 2. ఫిజిక్స్ వాలా 3.



॥గివినినిగి శిక్షణ తరగతులు 4. సైకిల్ పార్ట్ టెస్టులు (డిశిగ్బి)5. న్యూ మెనూ విద్యార్థుల బోధన అభ్యసన కోసం ।సీశ్బి ని ఉపయోగించడం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని ప్రతి కేజీబీవీ కి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం ద్వారా ఆన్లైన్ పాఠాలు వినిపించడం జరుగుతుందన్నారు. ప్రతి కేజీబీవీ లో ఉన్నటువంటి రిపేర్లను సరి చేయడం కోసం సివిల్ వర్క్స్ వేగవంతంగా జరుగుతున్నాయని, సివిల్ వర్క్స్ ద్వారా అన్ని కేజీబీవీ లలో అవసరమైన విద్యుత్తు పరికరాలతో పాటు శానిటేషన్ రిపేరు చేయడం జరుగుతుందని, వంటశాలలకు అవసరమైనటువంటి అన్ని రకాల సౌకర్యాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు, విద్యార్థులు శారీరక వ్యాయామం చేయడానికి అవసరమైనటువంటి స్పోర్ట్స్ మెటీరియల్ అధునాతనమైన టువంటి డ్యుయల్ డెస్కులు సమకూర్చడం ఈ వసతులన్నీ సద్వినియోగం చేసుకుంటూ గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో కేజీబీవీలు ఉత్తీర్ణ ఫలితాలలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచాయి.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

నరసింహుల పేట... జూలై18.. ప్రభాత వార్త...



ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతల సాకారం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్రావు అన్నారు శుక్రవారం మండలంలోని రామన్నగూడెం ఎంపీపీ యూపీఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు బేతమల్ల యాకన్న వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా విద్యార్థులకు టై బెల్టులు మరియు ప్లేట్లు విరాళంగా అందజేశారు. పీఆర్టీయు సంఘ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ ప్రధాన కార్యదర్శి కొండం సంజీవ మహిపాల్ చైర్పర్సన్ భాగ్యమ్మ సంధ్య హెడ్మాస్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మూడు ఉద్యోగాలు సాధించడం గర్వకారణం

**కాంగ్రెస్ నియోజకవర్గ**

**ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి**

తొర్రూరు జూలై 18 ప్రభాత వార్త

అనూష మూడు ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని యువత కాలయాపన చేయకుండా ప్రభుత్వం వెలువరించే నోటిఫికేషన్ లను అందిపుచ్చుకొని ఉద్యోగాలు సాధించాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. మండలంలోని కంటాయపాలెం గ్రామ పరిధిలోని కస్నా తండాకు చెందిన బానోతు అనూష మూడు ఉద్యోగాలు సాధించగా శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో యువతిని ఝాన్సీ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. గిరిజన యువతి అనూష స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీ ఐ)లో జూనియర్ అసోసియేట్,



ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడిబిఐ) లో జూనియర్ అసిస్టెంట్ మేనేజర్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్ పి ఎఫ్) కానిస్టేబుల్ గా ఉద్యోగాలు సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ... యువత లక్ష్యసాధన దిశగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఉద్యోగ సాధనకు పేదరికం అడ్డు కాదని అనూష నిరూపించిందని, మొక్కవోని దీక్షతో సన్నద్ధమై మూడు ఉద్యోగాలు సాధించడం అభినందనీయ ఎన్నారు. ఆడపిల్లలను అందరూ చదివించాలని, వారితో దేశ భవిష్యత్తు సాధ్యమని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలో లక్ష ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని, కేంద్రం కూడా ఈ స్థాయిలో ఉద్యోగాలు కల్పించలేదని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం మరో 40 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువరిస్తుందని, దానికై నిరుద్యోగ యువత సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మోకాటి వెంకన్న, నాయకులు ఎనగందుల శ్రీనివాస్, ఎన్. ఉపేందర్, మందపరి కుమార్, మందపురి శ్రీధర్, బానోత్ సోమన్న, రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించి రాధిక

జూలై18 నర్సింహులపేట.. ప్రభాత వార్త...



నూతన ఎంపీడీవోగా రాధిక శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో కిన్నెర యాకయ్య బదిలీపై చిన్నగూడూరు మండలానికి వెళ్లారు. మహబూబాబాద్ నుండి బదిలీపై నర్సింహులపేటకు రాధిక వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా పనిచేస్తానని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పని చేయాలి

**ఎర్రబెల్లి ధైర్యం ఉంటే రాజకీయంగా**

**ఎదుర్కోవాలని సవాల్**

**టీపీసీసీ ఉపాధ్యక్షురాలు**

**ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

తొర్రూరు జూలై 18 ప్రభాత వార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేసి అన్ని స్థానాలు గెలిచి సత్తా చాటాలని, ఎర్రబెల్లి దమ్ము ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో ఎంపీటీసీ క్లస్టర్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గ్రామస్తులు ఝాన్సీ రెడ్డిని డప్పు, కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం 18 నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు



ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులందరూ కలిసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని ఎవరు కూడా నిరుత్సాహం చెందవద్దని తెలిపారు. నియోజకవర్గంలోని 6 మండలాల్లో అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో కాంగ్రెస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పాలకుర్తిని కాంగ్రెస్ కంచుకోటగా నిలపాలని అభ్యర్థించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై పార్టీ శ్రేణులు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రజాబలంతో 50 వేల పైచిలుకు మెజార్టీతో ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డిని గెలిపించారని, ప్రజా వ్యతిరేకతతో ఓడిపోయిన బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు పాదయాత్రలు చేస్తున్నారని, పాదయాత్రలు చేసినా మోకాళయాత్రలు చేసిన గెలిచేది నిలిచేది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేకు, తనకు మధ్య విభేదాలు సృష్టించాలని గులాబీ నేతలు యత్నిస్తున్నారని, తాము అత్తా కోడల కాకుండా తల్లి బిడ్డల్లా ఉంటామని గుర్తు చేశారు. ఎర్రబెల్లికి ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకూ తనను ఏమీ చేయలేరన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో నియోజకవర్గం రాష్ట్రంలోని ముందు వరసలో ఉందన్నారు. చెర్లపాలెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన, ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తానని, చెర్లపాలెం, గోపాలగిరి తనకు రెండు కండ్ల లాంటివని తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల కోఆర్డినేటర్లు ఎర్రబెల్లి రాఘవరావు, జాటోత్ నెహ్రూ నాయక్, చర్లపాలెం ఎంపిటిసి క్లస్టర్ కోఆర్డినేటర్ పేరటి యాకూబ్ రెడ్డి, నాయకులు డాక్టర్ ధరావత్ రాజేష్ నాయక్ ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, గోపలగిరి గ్రామ ఇంచార్జ్ మల్లారెడ్డి, స్థానిక నాయకులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, బిరెడ్డి గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, మహబూబ్ రెడ్డి, కర్ర అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవ లక్ష్యం రెండు లక్షల మొక్కలు

*గూడూరు, జూలై 18, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 7 నుండి ప్రారంభమైన వనమహోత్సవ కార్యక్రమంలో ఎజెన్సీలోని గూడూరు మండలంలో కూడా కొనసాగుతోంది. మండలంలోని మొత్తం 41 గ్రామపంచాయతీల పరిధిలో వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అయితే విఐపి ప్రోగ్రాంకు సంబంధించి అవకాశం దొరకకపోవడంతో వనమహోత్సవానికి సంబంధించి పెద్దెత్తున ఏ కార్యక్రమం జరపలేకపోయినట్లు సమాచారం. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా 2.50 లక్షల మొక్కలు నాటడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో కమ్యూనిటీ ప్లాంటేషన్‌కు సంబంధించి 1.86 లక్షల మొక్కలు, గృహాల పంపిణికి సంబంధించి 72 వేల మొక్కలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిసింది. కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో భాగంగా హరితవనాలు, రోడ్ల వెంట ప్లాంటేషన్, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల ప్రాంగణాల్లో ప్లాంటేషన్, ఉద్యానవన మొక్కల ప్లాంటేషన్ చేపట్టనున్నారు. మండలంలోని 39 గ్రామపంచాయతీల్లో నిర్వహిస్తున్న నర్సరీల ద్వారా 2.30 లక్షల



మొక్కలు ప్లాంటేషన్‌కు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. కమ్యూనిటీ ప్లాంటేషన్‌కు సంబంధించి పలు గ్రామాల్లో రంధ్రాలు తీసే (పిట్టింగ్) కార్యక్రమం కొనసాగుతుండగా ఇప్పటి వరకు 72 వేల పిట్స్ తీయించగా అందులో శుక్రవారం వరకు 25 వేల మొక్కలు నాటినట్లు అధికారులు తెలిపారు. ఉన్న మొక్కల్లో ఎక్కువశాతం గుల్‌మొహర్, కానుగ, టెకోమా, ఖర్జూర మొక్కలు అందుబాటులో ఉన్నట్లు తెలిసింది. కమ్యూనిటీ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తూనే త్వరలో (హోమ్‌స్టెడ్) అన్ని గ్రామపంచాయతీల పరిధిలో ఇంటింటికి మొక్కల పంపిణి కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిసింది.




## ఇలా వస్తున్నది...అలా అయిపోతున్నది

### యూరియా కోసం రైతుల బారులు

*గూడూరు, జూలై 18, ప్రభాతవార్త*



ఒకవైపు వర్షాలు వెనకబడి సాగు ఆలస్యమవుతున్నా మరోవైపుయూరియా డిమాండ్ మాత్రం ఊహించనంతగా ఉంటోంది. యూరియా లోడ్ వచ్చిందంటే చాలు ఖరీదు కోసం మహిళలతో సహా రైతులు బారులు తీరుతున్నారు. ఇటీవలి కొద్ది రోజులుగా స్థానిక పిఎసిఎస్ కార్యాలయ ప్రాంగణంలో ఈ దృశ్యాలు కనిపిస్తున్నాయి. మండల వ్యాప్తంగా ఈ వానాకాలం సీజన్‌లో 28 వేల ఎకరాల్లో వ్యవసాయ సాగు జరగనున్నట్లు అంచనా ఉండగా ఇప్పటికే మక్కజొన్న, ప్రత్తి పంటల సాగు ప్రారంభమైంది. ఈ సంవత్సరం మొక్కజొన్న సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో యూరియా డిమాండ్ కూడా అదే స్థాయిలో ఉంది. మండలంలో సాగుకానున్న పంటల అవసరాల మేరకు 3 వేల టన్నుల యూరియా అవసరమవుతుందని వ్యవసాయాధికారుల అంచనా. అయితే ఇప్పటివరకు ఇందులో 700 టన్నుల యూరియా మండలంలోని గుర్తించిన కౌంటర్ల ద్వారా విక్రయాలు జరిగినట్లు అధికారులు చెపుతున్నారు. పిఎసిఎస్‌కు సంబంధించి గూడూరు, అప్పరాజుపల్లి కౌంటర్ల ద్వారా రోజుకు 120 టన్నుల యూరియా ఇండెంట్ ఇస్తుండగా సరాసరిన రోజులు 30 నుండి 40 టన్నుల యూరియా దిగుమతవుతున్నట్లు తెలిసింది. ఇవే కాకుండా మండలంలో మరో రెండు ఆగ్రోస్ సెంటర్ల ద్వారా యూరియా విక్రయాలకు అనుమతి ఉన్నప్పటికీ ఎక్కువ శాతం పిఎసిఎస్ కౌంటర్ల ద్వారానే యూరియా విక్రయాలు జరఉగుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటి వరకు పిఎసిఎస్ ద్వారా గడచిన నెల రోజుల్లో సుమారు 450 టన్నుల యూరియా విక్రయించినట్లు ఆ కార్యాలయ వర్గాలు తెలిపాయి. అయినా యూరియా ఎప్పుడొచ్చినా ఖరీదు కోసం రైతులు బారులు తీరుతున్న పరిస్థితి నెలకొని ఉంది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం కూడా ఒక లారీ లోడ్ (444 బస్తాలు) యూరియా రాగా ఒకవైపు బస్తాలు అన్‌లోడ్ చేస్తుండగానే మరోవైపు పెద్ద సంఖ్యలో రైతులు వాటి కోసం లైన్ కట్టిన దృశ్యం కనిపించింది. ఒకో రైతుకు కనీసంగా 3 యూరియా బస్తాలు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా యూరియా మండలంలోని రైతుల అవసరాలకు సరిపడా వస్తుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్ అన్నారు. బయట జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో రైతులు తమకు యూరియా దొరుకుతుందో దొరకదో అన్న భయంతో మాత్రమే లైన్లు కడుతున్నారన్నారు. ప్రతి నిత్యం మండలానికి యూరియా లోడ్ వస్తున్నదని, ఇక్కడున్న డిమాండ్ నేపథ్యంలో ప్రస్తుతం నడుస్తున్న కౌంటర్లకు తోడు పిఎసిఎస్ ఆధ్వర్యంలో పొనుగోడు గ్రామంలో కూడా యూరియా విక్రయ కేంద్రం త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. దీనికి సంబంధించి అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో దస్రుతండా వాసి మృతి పరామర్శించిన మాజీ ఎంపి కవిత

*గూడూరు, జూలై 18, ప్రభాతవార్త*



హైదరాబాద్‌లోని ఇబ్రాహింపట్నం పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని మచ్రిమిట్ట శివారు తోటదస్రుతండాకు చెందిన మాజీ వార్డు సభ్యుడు గుగులోతు జనార్థన్ (45) దుర్మరణం చెందాడు. ఈ ప్రమాదంలో మొత్తం నలుగురు మృతి చెందగా అందులో జనార్థన్ ఒకరు. ఇంజనీరింగ్ డిగ్రీ చదువుతున్న తన కూతురు సుమతి గురించి రెండు మాసాల క్రితం జనార్థన్ కుటుంబం హైదరాబాద్ వెళ్లి ఉంటున్నట్లు తండావాసులు తెలిపారు. తన భార్య మైబుతో కలిసి చెరో పని చేసుకుంటూ జీవనం గడుపుతున్న జనార్థన్ ఇటీవల తండాలో జరుపుకున్న సీత్లాభవాని పండుగకు కూడా సకుటుంబంగా వచ్చి వెళ్లినట్లు తెలిసింది. కాగా తన బంధుమిత్రులతో కలిసి కారులో ప్రయాణిస్తున్న క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున ఆదిభట్ల శివారులో రోడ్డుపై ఆగిఉన్న లారీని కారు ఢీకొట్టిన ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారందరు మృతి చెందారు. జనార్థన్ మరణవార్త తెలుసుకున్న తండాకు చెందిన ఆయన బంధువులు, మిత్రులు ఆరోజు ఉదయమే హైదరాబాద్‌కు తరలివెళ్లారు. కాగా రోడ్డు ప్రమాదంలో జిల్లా వాసులు మృతి చెందినట్లు తెలుసుకున్న మానుకోట మాజీ ఎంపి మాలోతు కవిత పోస్టుమార్టం జరిగే ప్రాంతానికి చేరుకొని అక్కడ రోదిస్తున్న మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. పోస్టుమార్టం అనంతరం జనార్థన్ మృతదేహాన్ని దస్రుతండాకు తరలించగా పలువురు స్థానిక రాజకీయనాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అదే ప్రమాదంలో జనార్థన్‌తో పాటు ఉన్న దస్రుతండాకు చెందిన మరో మాజీ వార్డు సభ్యుడి అల్లుడు కొత్తగూడ మండలం మాసంపల్లి గ్రామవాసి మాలోతు చందులాల్ కూడా మృతి చెందగా ఆయన మృతదేహాన్ని కూడా అతని స్వగ్రామానికి తరలించారు. జనార్థన్ మృతితో తోటదస్రుతండాలో విషాదం అలుముకుంది.

## కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్టర్ యూనిట్ సందర్శించనున్న రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

*ప్రభాతవార్త సుబేదారి:*

ఓరుగల్లు ప్రజల చిరకాల స్వప్నమైన కోచ్ ఫ్యాక్టరీనీ 2023 సంవత్సరంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు స్వయంగా కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ (ళిలీగి) కు భూమిపూజ చేశారు. ఆనాడు ప్రారంభమైన నిర్మాణం పనులు ఇప్పుడు దాదాపు 6070 శాతం వరకు పూర్తయ్యాయి. వాటిని పరిశీలించడానికి కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి గారు, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారు సికింద్రాబాద్ నుండి కాజీపేట జంక్షన్ కి ప్రత్యేక రైలులో చేరుకొని అక్కడి నుండి కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ (ళిలీగి) ను పరిశీలించనున్నారు.ఈ సందర్భంగా బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కొలను సంతోష్ రెడ్డి గారి అధ్యక్షతన హనుమకొండ హంటర్ రోడ్డు దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కొలను సంతోష్ రెడ్డి గారు మాట్లాడుతు బిజెపి హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి కేంద్ర మంత్రులను భారీ ర్యాలీగా రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ (ళిలీగి) కు చేరుకుంటామని. కావున ఈ యొక్క పర్యటన కార్యక్రమంలో బిజెపి ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన ప్రతి ఒక్కరు హాజరై వారి పర్యటనను విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు.ఈ యొక్క సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మర్తినేని ధర్మారావు, రాష్ట్ర నాయకులు డా.పగడాల కాళిప్రసాద్, చాడ శ్రీనివాస్ రెడ్డి, రావుల కిషన్, డా. సిరంగి సంతోష్, జిల్లా నాయకులు, డివిజన్ /మండల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## పింగిళి కళాశాలలో గోరింటాకు సంబరాలు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూలై 18 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ !! పీజీ కళాశాల (అటానమస్) హనుమకొండలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జూలై 18న గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమోళి మాట్లాడుతూ గోరింటాకు పెట్టు కోవడం మనఆచారాలను గౌరవించడమే కాకుండా ఆరోగ్యం,సౌందర్యం పెంపొందు తాయనీ అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మహిళాసాధికారత విభాగం కన్వీనర్ డా.పి.అరుణ మాట్లాడుతూ గోరింటాకు ఆషాఢంలో పెట్టుకోవడంలో శాస్త్రీయత కూడా ఉందనీ, గోరింటాకు ద్వారా చెడు బాక్టీరియాను పారద్రోలడం,అనేక వ్యాధులకు నివారణ గా కూడా గోరింటాకుదివ్యౌషధంగా ఉపయోగ పడుతుందని అన్నారు. కళాశాలలోని మహిళా అధ్యాపకులందరూ విద్యార్థినిలు పలు రకాల గోరింటాకు డిజైన్లను వేసుకొని ఉత్సాహంగా గోరింటాకు సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి సుహాసిని, అకడమిక్ కోఆర్డినేటర్ డా.అరుణ ,రత్నమాల,రాజేశ్వరి,మహిళాఅధ్యాపకులు మరియు విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేశారు.



## ఎల్ బి కాలేజీ వరంగల్ ఇగ్నో అడ్మిషన్ల చివరి తేదీ జూలై 31

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూలై 18 :*

స్థానిక ఎల్.బి. కళాశాలలోని ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ ( ఇగ్నో )లో కొత్త అడ్మిషన్ల కొరకు పలు మాస్టర్, బ్యాచిలర్ డిగ్రీ, పి.జి.డిప్లొమా డిప్లొమా మరియు సర్టిఫికెట్ ప్రోగ్రాంలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇగ్నో హైద్రాబాద్ రీజనల్ సెంటర్ అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్.వై. వెంకటేశ్వర్లు, లాల్ బహదూర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. అరుణా డి.హెచ్.రావు, ఇగ్నో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ యస్.వి.రమణా రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం ఇగ్నో టర్మ్ ఎండ్ పరీక్షల నిర్వహణ తీరును డాక్టర్.వెంకటేశ్వర్లు పర్యవేక్షి ంచి,సంతృప్తి వ్యక్తం చేశారు.ఇగ్నో ప్రవేశాల కోసం అభ్యర్థులు జూలై 31 వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకుఅభ్యర్థులు, 98493 81085 నెంబర్ లో లేదా [illegible] వెబ్ సైట్ చూడాలని కోరారు.



# యథేచ్ఛగా సాగుతున్న మట్టిదందా

**-ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇతర ప్రాంతాలకు తరలింపు**
**-పగలు రాత్రి లేకుండా కొనసాగుతున్న దందా**
**-అనుమతి లేదు అడిగేవారు లేరు**
**-ప్రభుత్వ ఆదాయానికి గండి**
**-చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**





చెన్నారావుపేట, జులై 18, ప్రభాతవార్త

చెట్టు పేరు చెప్పుకొని పండ్లు అమ్మినట్లుగా ఇందిరమ్మ ఇండ్ల పేరుతో దళారులు యదేచ్ఛగా మట్టి దందా చేస్తున్న సంఘటనలు మండలంలో యదేచ్ఛగా సాగుతున్నాయి. పగలు, రాత్రి అనే తేడా లేకుండా అనుమతి లేదు అడిగేవారే లేరు అనే కోణంలో దళారులు గ్రామాల్లో ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతున్నారు.

**-ఉప్పరపల్లి పెద్దచెరువులో యదేచ్ఛగా దోపిడి....**

కాగా మండలంలోని ఉప్పరపల్లి గ్రామంతో పాటు పలు గ్రామాల్లో యదేచ్ఛగా మట్టి దంద కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఆయా గ్రామపంచాయతీలు కాని లేదంటే సంబంధిత నీటి పారుదల శాఖ రెవిన్యూ అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది వారి అనుమతి తోనే చెరువు మట్టిని పంట పొలాలకు తరలించాల్సి ఉంటుంది. కాగా మండలంలో నిబంధనలకు పూర్తి విరుద్ధంగా కొనసాగుతుంది. పెద్ద చెరువు నుండి మట్టి పగలు రాత్రి అనే తేడా లేకుండా తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**-ఇందిరమ్మ ఇండ్ల పేరుతో దందా....**

కాగా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసింది. అట్టి ఇండ్ల కోసం మట్టి తరలింపుకు ప్రభుత్వం ఎలాంటి షరతులు విధించలేదు. కాగా ఈ సాకుతో దళారులు, యదేచ్ఛగా మట్టి తరలింపు చేస్తున్నారంటున్నారు. ప్రైవేటు వ్యక్తులకు ఇతర కార్యకలాపాలకు మట్టిని తీసుకెళుతున్నారన్నారు. అడ్డూ అదుపు లేకుండా చెరువు మట్టి పోతుందంటున్నారు.

**-అధిక ధరలకు విక్రయం పట్టించుకోని అధికారులు....**

కాగా నిబంధనల ప్రకారం గ్రామంలోని చెరువుమట్టిని రైతులకు పంట పొలాలకు తరలించాల్సి ఉంటుంది. అందుకు భిన్నంగా దళారులు మట్టిని ఉప్పరపల్లి నుండి నేరుగా ఇతర గ్రామాలు, నర్సంపేట పట్టణానికి యంత్రాల ద్వారా తరలిస్తున్నారంటున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.1500 నుండి 2వేల వరకు ధరలు పెంచి నిలువు దోపిడి చేస్తున్నారంటున్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి యదేచ్ఛగా మట్టి దందా సాగుతుందంటున్నారు. గ్రామాల్లో పగలు రాత్రి అనే తేడా లేకుండా మట్టి దందా జరుగుతున్నా సంబంధిత నీటి పారుదల శాఖ పోలీసు, రెవిన్యూశాఖ గ్రామపంచాయతీలు పట్టించుకోవడం లేదంటున్నారు. అనుమతి లేకుండానే మట్టి వ్యాపారం చేస్తున్నారంటున్నారు. దీంతో గ్రామాల్లోని చెరువులు కుంటల్లో ఇష్టారాజ్యంగా మట్టి తీయడంతో గుంతలు ప్రమాదకరంగా మారుతున్నాయంటున్నారు. అంతేగాక గ్రామాల్లో అంతర్గత రోడ్లు సైతం పాడైపోతున్నాయంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మట్టి దందాను అరికట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.



# మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

**-నర్సంపేటలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు**
**-రేషన్ కార్డులు మహిళలకు చెక్కులు అందించిన ఎమ్మెల్యే దొంతి**





నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త

సమాజంలో ఉన్న మహిళలు ఆర్థిక పరిపుష్టితో పాటు ఆర్థిక స్వలంభన దిశగా అడుగులు వేస్తేనే సమాజం రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబురాల కార్యక్రమంలో భాగంగా



గురువారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి నూతన రేషన్ కార్డులతో పాటు మహిళలకు పలు రకాల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించి ఆర్థికంగా భలోపేతం అయ్యేటట్లు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పలు రకాల పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. త్వరలోనే నర్సంపేట పట్టణ కేంద్రంలో మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండల మహిళా సమాఖ్యలకు అందించిన ఆర్టీసి బస్సుల ద్వారా ప్రతి సమాఖ్యకు ప్రతి నెల రూ.70వేల ఆదాయం వస్తుందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో మొదటి విడుతలో 2064 నూతన రేషన్ కార్డులు, 10209 కుటుంబ సభ్యులు అదనంగా నమోదు చేసిన కార్డులు అందించనున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారి కార్యక్రమం నిరంతరం జరుగుతుందన్నారు. అదేవింగా మహిళలు సంఘాలలో సభ్యులుగా చేరి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని వాటి ద్వారా లబ్దిపొంది ఆర్థిక పరిపుష్టి సాధించాలని వారి సంపాదనలో కొంత పొదుపు చేసుకొని కొంత బ్యాంకుకు నెల నెల చెల్లిస్తే తిరిగి బ్యాంకులు వడ్డీలేని రుణాలు అందిస్తాయన్నారు. ఇంటికి ఇల్లాలు దీపం అన్నట్లుగానే ఇంటిలోనే మహిళా పొదుపు చేసా సంపాదిస్తే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని తద్వారా గ్రామం, పట్టణం, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సబ్సిడీ గ్యాస్, ఉచిత కరెంటుతో పాటు కావాల్సి నన్ని వడ్డీ లేని రుణాలతో పాటు ప్రమాదబీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఇందిరమ్మ పాలనలో మహిళలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం



ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేసే అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మకూడదన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సంబురాలు జరుగుతుంటే కావాలని విమర్శలు చేయడం సరికాదన్నారు. ఎవరు ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా మహిళల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారద, జిల్లా పరిషత్ సీఈవో రాంరెడ్డి, డీఆర్‌డీవో కౌసల్యదేవి, డీఎస్‌వో కిష్టయ్య, స్థానిక ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రవిచందర్‌రెడ్డి, స్థానిక మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు, నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ హరీష్‌రెడ్డి, స్థానిక సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, స్థానిక ఎంపిడివో శ్రీనివాసరావు, పలు మండలాల ఐకెపి ఏపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షురాల్లు అధ్యక్షులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



ప్రజలలోకి తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాల అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

**తరిగొప్పుల, జూలై 18 (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల లోకి తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, మండలయువ నాయకుడు బైకాని బాలరాజు యాదవ్ అన్నారు. మండల పరిధిలోని అంకుశాపురం గ్రామంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు చిన్నముత్తి యాదయ్య అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మౌళిక సదుపాయాలు కరువయ్యాయని, పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు, దళిత బంధు, బి. సి బంధు, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని మోసం చేసిందని ఎద్దేవా చేశారు. మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ల సహకారంతో, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కావున రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలలో ప్రతీ కార్యకర్త పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించు కోవాలని కోరారు. మండల యువ నాయకుడు బాలరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఆనాటి వై యస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హాయం లోనే ఉచిత కరెంట్, రైతు రుణమాఫీ తదితర సంక్షేమ పతకాలు ప్రారంభం అయ్యాయని, బిఆర్ఎస్ చేసిన సంక్షేమం కేవలం తమ స్వంత పార్టీ నాయకులకే తప్ప, పేదలకు చేసిన న్యాయం శూన్యం అని గత ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ఏదేమైన ప్రతీకార్యకర్త ప్రస్తుత మన కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాల అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అర్జుల పోషిరెడ్డి, బృంగి శివ కుమార్, ఎం డి యాకుబ్, మాదాసు బిక్షపతి, ఎర్రోజు బిక్షపతి, కత్తుల సాయి రెడ్డి, సిరిగిరి దాసు, అరుణ్‌రెడ్డి, భీమానాయక్, మహేందర్ రెడ్డి, కత్తుల కొమురయ్య, కల్వ రాజు, గోరంతల వీరన్న, లూకా, సురేందర్ రెడ్డి, తమోస్, పంగ కిరణ్, శ్రీపాల్ రెడ్డి, నామ్ శ్రీనివాస్, జంజల సంతోష్, యేసోబ్, మల్లేష్, వెంకటేష్ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటిని ఒడిసి పడతాం

**- పోలీస్‌స్టేషన్‌లో ఇంకుడుగుంత నిర్మించిన కలెక్టర్ - డీసీపీ**



**రఘునాథపల్లి, జూలై 18 (ప్రభాతవార్త) :** మన జిల్లా మన నీరులో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లో చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హాజరై డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇంకుడుగుంత నిర్మాణం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ భూగర్భ జలాల పరిరక్షణ అనేది ఒక సామాజిక బాధ్యత అన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు, భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు విరివిగా నిర్మించుకోవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా పర్యావరణంలో మార్పులు వస్తుంటాయాని ఈ భూగర్భ జల మట్టం ప్రమాద స్థాయికి చేరక ముందే మేల్కొని భూగార్భ జలమట్టాన్ని పెంచవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. ఇందుకు ఇంకుడు గుంతలు ఒక మార్గమని, ఈ కార్యక్రమాన్ని వ్యక్తి గతంగా, సామాజిక పరంగా భారీఎత్తున చేపట్ట గలిగితే భవిష్యత్ తరాలకు కలుషితం లేని నీరు, స్వచ్ఛమైన నీరును అందించగలుగుతామన్నారు. మన జిల్లా మననీరులో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు మొదలగు వాటిలో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టామని, ఇదే విధంగా ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఉండేలా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి వనమహోత్స వంలో భాగంగా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ దూదిమెట్ల నరేష్, ఎఫ్ఆర్వో కొండల్‌రెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శోభారాణి, బీట్ ఆఫీసర్ రమేష్, నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు టిఆర్ఎస్‌కి ఎలాంటి సంబంధంలేదు..!

**బచ్చన్నపేట, జూలై 18 (ప్రభాతవార్త) :** ఇందిరమ్మ ఇండ్లకు టిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు అని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాద్ ఆరోపణలు చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు టిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వని టిఆర్ఎస్ నాయకుల్లారా. ఏం చేశారని పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కేసీఆర్ కు పాలాభిషేకం చేశారు.. పది సంవత్సరాల్లో పేద వర్గాన్ని పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మా నాయకులు జనగామ ప్రాంత అభివృద్ధి ప్రదాత డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి చొరవతో జనగామ నియోజకవర్గంలో ప్రతి పేదవాడి సొంతింటి కల సహకారం చేసే విధంగా ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదవాడి కల నెరవేర్చింది. దానికి టిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ కు పాలాభిషేకం చేయడం సిగ్గుచేటు. మండల ప్రజలందరూ అన్ని గమనిస్తున్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తారు. అని బచ్చన్నపేట మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు.

## వసతిగృహాలను నిరంతరం పర్యవేక్షించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



**జనగామ టౌన్, జూలై 18 (ప్రభాతవార్త) :** వసతిగృహాలను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. శుక్రవారం రాత్రి రెసిడెన్షియల్ స్కూల్స్, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వసతి గృహాలు, కె.జి.బి. వి.ల నిర్వహణ పై సంబంధించిన అధికారులతో గూగుల్ మీట్ ద్వారా అదనపు కలెక్టర్‌లతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించారు. అధికారులకు ముందస్తు జాగ్రతలు, తీసుకునే చర్యలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాల పై పర్యవేక్షణ చేయాలన్నారు. వార్డెన్స్ తో వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాలలో విద్యార్థులను బయటకు అనుమతించరాదు. అలాగే ఇంటి నుండి తీసుకుని వచ్చే ఆహార పదార్థాలు చెక్ చేయాలన్నారు. బియ్యం, పప్పు, గ్రుడ్లు, పాలు, నూనె వస్తువులు తాజాగా ఉండా లన్నారు. వండిన భోజనం ముందుగా అధికా రులు, సిబ్బంది తినాలని, ఆతర్వాతనే పిల్లలకు వడ్డించాలన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్, కె.జి.బి.వి. స్కూల్స్, వసతి గృహాలలో 8,9వ తరగతి విద్యార్థులతో ఫుడ్‌కమిటీ ఏర్పాటు చేయా లని, ఉపాధ్యాయులు ఆ కమిటీలో ఉండాల న్నారు. విద్యార్థుల సంఖ్య రిజిస్టర్ లో ప్రతి రోజు నమోదు చేయాలన్నారు. అలాగే వినియోగించిన సామగ్రిని రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. పర్యవేక్షించిన అధికారుల సంతకం తీసుకోవాల న్నారు. విద్యార్థులనుమాత్ర విసర్జనకు బయటకు వెళ్లనీయరాదన్నారు. పాము, కుక్క కాటు మందులు అందుబాటులో ఉండాలని, సమీపం లోని పి. హెచ్. సి. వైద్యుల నెంబర్లు ప్రతి వసతి గృహంలో ఉండాలన్నారు. పంచాయతీ అధికారు లు వసతి గృహాలలో శుభ్రత కొరకు శానిటేషన్ చేపట్టాలని, బ్లీచింగ్ చేయించాలని, దోమలు రాకుండా ఫాగింగ్ చేపట్టాలన్నారు. పరిసరాల్లో చెత్త చెదారం తొలగించాలన్నారు. మీట్‌లో ఆర్డీఓ లు, విద్య, వైద్య శాఖల అధికారులు, రెసిడెన్షి యల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**నర్మెట, జూలై 18 (ప్రభాతవార్త) :** కాలానుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ సుకన్య అన్నారు. శుక్రవారం సిబ్బంది నిర్వహించిన ఇంటింటి పరిశీలన క్యాంపులో పాల్గొన్న ఆమె పలు సూచనలు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రతి మంగళ, శుక్రవారాలలో డ్రైడే నిర్వహించి మురుగునీరు నిలువ లేకుండా చూడడంతో పాటు మురుగునీటి ప్రాంతాలలో ద్రావణాన్ని పిచికారి చేయాలని సూచించారు.

## భర్తపై భార్య ఫిర్యాదు..

**నర్మెట, జూలై 18 (ప్రభాతవార్త) :** భార్య ఫిర్యాదుతో భర్తపై పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన నర్మెటలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీస్ తెలిపిన వివరాలు మేకల రమేష్ 2007లో లక్ష్మీ వివాహం చేసుకోగా ముగ్గురు సంతానం. ఆర్ఎంపీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న సమయంలో హైదరాబాద్‌కు చెందిన మంజులను రెండవ వివాహం చేసుకొని మెడికల్ షాప్ పెట్టించి ఆమె పేరున కొంత భూమిని రిజిస్ట్రేషన్ చేయడంతోపాటు ఆమె వద్దనే ఉంటున్నాడని తెలిపారు. ఆమెకు ముగ్గురు సంతానం. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం మొదటి భార్య ఇంటికి వెళ్లి ఆమెపేరు మీద ఉన్న భూమిని తనపేరు మీద చేయాలని లేదంటే చంపేస్తానని బెదిరిస్తూ గొడవ చేశాడని, దీంతో లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై నైనాల నాగేష్ తెలిపారు.

## గ్రామగ్రామాన గులాబీ జెండా ఎగురాలి



**నర్మెట, జూలై 18 (ప్రభాతవార్త) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన గులాబీ జెండా రెపరెపలాడాలని క్లస్టర్ ఇంచార్జీలు బాల్దె సిద్దిలింగం, యు. నరసింహులు, ధర్మపురి శ్రీనివాస్, గంధం సతీష్వరెడ్డి, మహమ్మద్ యాకుపాషా అన్నారు. పార్టీ మండలశాఖ అధ్యక్షులు చింతకింది సురేష్ అధ్యక్షతన ఇప్పలగడ్డ, మాన్సింగ్ తండా, ఆగపేటలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. టిఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన రేవంత్‌రెడ్డి సర్కారు పనితీరును ప్రజలు ఎండగట్టాలన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**నర్మెట, జూలై 18 (ప్రభాతవార్త) :** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని, ఆ దిశగా ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేసి గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాలతో మండలంలోని కన్నెబోయిన గూడెం, వెల్దండ, అమ్మాపురంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించి గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండాను ఎగరవేసి కాంగ్రెస్ సత్తా చాటాలని అన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు రాజమణి, లక్ష్మీనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు, అనుబంద సంఘాల నాయకులు, మహిళా నాయకులు, నామినేటెడ్ పదవుల డైరెక్టర్లు, సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం

**చిల్పూర్, జూలై 18 (ప్రభాతవార్త) :** రేషన్‌కార్డుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన పేద ప్రజల కళ్ళల్లో ఆనందం నింపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మీ గార్డెన్స్‌లో నూతనరేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసి నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రతిపక్షాల కళ్ళకు కనిపించడం లేదని ఆరోపించారు. విమర్శలు చేసే ముందు ఆలోచించాలని సూచించారు. అధికారంలో ఉన్ననాడు విపరీతమైన అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఈ స్థాయిలో అవినీతికి పాల్పడిన ప్రభుత్వాన్ని ఇప్పటి వరకు చూడలేదని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం మీద, కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ మీద కేసులు ఉంటే కవిత తెలంగాణ మహిళలు తలదించుకునే విధంగా మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లి వచ్చిందన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా అవినీతికి పాల్పడితే ఇప్పుడు ఏ విధంగా కేసులు ఎదుర్కొంటున్నారో చూస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల కల సాకారం అయ్యిందని అన్నారు. అర్హులైన ప్రతీఒక్కరికి రేషన్ కార్డులు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్‌రావు, మార్కెట్ కమిటీ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో, వెంకన్న, డిఎస్ఓ, స్వరస్వతి ఎంఆర్ఓ. సరస్వతి ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.